18వ వసంతంలోకి..
నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల





సమిష్టిగా పనిచేసి జిల్లా ప్రగతిని సాధిద్దాం

అధికార యంత్రాంగం బాధ్యతతో పని చేయాలి

వెలిగొండ ప్రాజెక్టు పూర్తికి ప్రభుత్వం వేగవంత చర్యలు

సర్వీసు ఈనాం భూములు అన్యాక్రాంతం కాకుండా ప్రత్యేక దృష్టి

చదలవాడ పశుక్షేత్రాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలి

జిల్లా సమీక్ష మండలి సమావేశంలో ఇన్‌చార్జ్ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

రాజకీయాలకు అతీతంగా జిల్లాను అభివృద్ధి చేసుకుందాం: మంత్రి స్వామి

సమావేశంలో పలు కీలకమైన శాఖలపై చర్చ

పలు సమస్యలను లేవనెత్తిన అధికార, విపక్ష ఎమ్మెల్యే

# ప్రకాశం అభివృద్ధే అంతిమ లక్ష్యం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రకాశం జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా సమీక్ష మండలి సమావేశం జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి, శాసనమండలి సభ్యులు తూమాటి మాధవరావు, ఎపి మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, రాష్ట్ర పర్యాటకా భివృద్ధి సంస్థ ఛైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ, 20 సూత్రాల అమలు కమిటీ ఛైర్మన్ లంకా దినకర్, ఒంగోలు, మార్కాపురం, కనిగిరి, గిద్దలూరు, దర్శి, యర్రగొండపాలెం, ఎస్.ఎన్.పాడు ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధనరావు, కందుల నారాయణరెడ్డి, డాక్టర్ ముక్కు







ఉగ్ర నరసింహారెడ్డి, ముత్తుముల అశోక్ రెడ్డి, డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, టి.చంద్రశేఖర్, బి.ఎన్ విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ, దాని అనుబంధ శాఖలైన ఉద్యానశాఖ మైక్రో ఇరిగేషన్, పశు సంవర్ధక శాఖ, మత్స్య శాఖలతో పాటు ఇరిగేషన్, ఆర్‌అండ్‌బి శాఖలకు సంబంధించి అజెండా అంశాలపై చర్చించగా పలువురు శాసన సభ్యులు పలు సమస్యలను మంత్రులు, జిల్లా కలెక్టర్ల దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ సందర్భంగా ఇన్‌చార్జి మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన తరువాత జరిగే తొలి జిల్లా సమీక్ష మండలి సమావేశంలో వ్యవసాయ శాఖ, దాని అనుబంధ శాఖలైన ఉద్యాన శాఖ మైక్రో ఇరిగేషన్, పశు సంవర్ధక శాఖ, మత్స్యశాఖలతో పాటు ఇరిగేషన్, ఆర్‌అండ్‌బి శాఖల ద్వారా అమలు జరుగుతున్న కార్యక్రమాలపై కూలంకుషంగా ప్రశాంత వాతావరణంలో చర్చించడం జరిగిందని, సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. వెనుకబడిన ప్రకాశం జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా అభివృద్ధిలో రాజకీయాలకు అతీతంగా

మిగతా 3లో

## ప్రకాశం అభివృద్ధికి బాటలు వేద్దాం: మంత్రి స్వామి



రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి పనిచేయాలన్నారు. జిల్లాకు జీవనాడి అయిన వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణాన్ని త్వరగా పూర్తీ చేసేలా ప్రణాళికాబద్ధంగా ముందుకు పోవడం జరుగుచున్నదన్నారు. గత నెలలో ఇరిగేషన్ శాఖ మంత్రి స్వయంగా వచ్చి వెలిగొండ ప్రాజెక్టు పరిస్థితిని చూడటం జరిగిందన్నారు. జిల్లాలో పల్లె పండుగ కార్యక్రమం కింద చేపట్టిన పనులన్నీ రానున్న రెండు నెలల్లో పూర్తీ చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుచున్నదన్నారు. ఈ సమావేశంలో ప్రజాప్రతినిధులు చర్చించిన అంశాలను పూర్తీ చేసేలా కృషి చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు.

## వెలిగొండ పూర్తికి చర్యలు తీసుకోవాలి: ఎంపి మాగుంట



వెలిగొండ ప్రాజెక్టును త్వరగా పూర్తీ చేస్తే సుమారు 4.50 లక్షల ఎకరాలకు సాగునీరు, 22 లక్షల మంది ప్రజలకు తాగునీరు అందుతుందని, జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి ఈ ప్రాజెక్టును సరిచేసుకోవాల్సిన అవసరం ఉందని ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి అన్నారు.

## ప్రజల సమస్యలపై ప్రత్యేక దృష్టి: కలెక్టర్ అన్సారియా



జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా మాట్లాడుతూ స్వీకారం కార్యక్రమం కింద జిల్లా లోని అన్నీ సంక్షేమ వసతి గృహాలలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవడం జరుగుచున్నదన్నారు. జిల్లాలో ఉపాధి హామీ పథకం కింద మెటీరియల్ కంపోనేంట్ కింద 120 కోట్లు మంజూరు జరిగిందన్నారు. ముఖ్యంగా ఎస్.సి ఎస్.టి కాలనీల్లో సిసి రోడ్లు, సైడు కాలువలు నిర్మించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుచున్నదన్నారు. ప్రతి గ్రామంలో గ్రామ సభలు నిర్వహించి రీసర్వే ఏర్పడిన సమస్యలను తొలగించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వివిధ సమస్యలపై ప్రజల నుంచి వచ్చే అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు.




## గంజాయి, చోరీ కేసుల్లో నిందితులు అరెస్టు



## కార్తీక సోమవారం.. పోటెత్తిన భక్తజనం

## శివాలయం నిర్మాణం పూర్తి చేయాలని విశ్వహిందూ పరిషత్ నిరసన



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం గంగా పార్వతీ సమేత శ్రీ సోమేశ్వర స్వామి దేవాలయ (శివాలయం) నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని విశ్వహిందు పరిషత్ తరపున డిమాండ్ చేశారు. ఈ డిమాండ్‌కు మద్దతుగా మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ పాల్గొన్నారు.గత ప్రభుత్వ హయాంలో శివాలయం నూతనంగా నిర్మించడానికి నిర్మూలన చేసిన నేపథ్యంలో, పునర్నిర్మాణం పూర్తి చేయలేదని, నేటి కూటమి ప్రభుత్వంలో గడిచిన ఐదు నెలల నుంచి ఇటుక రాయి కూడా పెట్టలేదని విశ్వహిందూ పరిషత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.విశ్వ హిందు పరిషత్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో ఈ దేవాలయం త్వరగా నిర్మాణం చేపట్టి వెను వెంటనే పూర్తి చేయాలన్న డిమాండ్ తో నిరసన తెలియజేశారు. నిరసన తెలిపిన వారిలో ఉమ్మడి గుంటూరు జిల్లా మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్, బిజెపి నాయకులు, ధూళిపాళ్ల శీను, బంర్రెడ్డి రజిని, తదితరులు ఉన్నారు.

## ఏపీ పబ్లిక్ కమిషన్ చైర్మన్‌ను కలిసిన తిరువిధుల



బాపట్ల, మేజర్‌న్యూస్: మాలమహానాడు రాష్ట్ర కన్వీనర్ కొర్రపాటి సురేష్, యానాది హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు తిరువీధుల శంకర ప్రసాద్ సోమవారం ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ కమీషన్ ఛైర్మన్ అనురాధని విజయవాడ లోని వారి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛంతో అభినందనలు తెలిపారు.ఎస్సీ ఎస్టీ ఉద్యోగ నియామకాలపై చర్చించి వినతిపత్రం అందజేశారు.యానాది హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు తిరువీధుల శంకర్ ప్రసాద్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఎస్సీ ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయకుండా పెండింగ్‌లో పెట్టడం వలన ఎస్సీ ఎస్టీ నిరుద్యోగులు తీవ్రంగా నష్టపోయారని బ్యాక్‌లాగ్ పోస్టులు తక్షణమే భర్తీ చేసి ఎస్సీ ఎస్టీ నిరుద్యోగులకు న్యాయం చేయాలని కోరారు.ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ కమీషన్ ఛైర్మన్ అనురాధ సానుకూలంగా స్పందించి ఇంటర్వ్యూ రద్దు విధానం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని ఎస్సీ ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులకు నోటిఫికేషన్లు జారీ చేసి భర్తీ చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.

## ఎస్ టి లకు ప్రత్యేకంగా ఆధార్ నమోదు కేంద్రం ఏర్పాటు



రేపల్లే, మేజర్‌న్యూస్: ప్రభుత్వం అందించే పథకాలను ప్రతి ఒక్కరికి అందించడానికి ఆధార్ కార్డు ప్రామాణికం కాక ఆధార్ కార్డు లేని ఎస్టి సామాజిక వర్గానికి ప్రత్యే కంగా చోడాయపాలెంలో ఆధార్ నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తహశీల్దార్ మోర్ల శ్రీనివాసరావు తెలి పారు. సోమవారం రేపల్లె మండలం బొబ్బర్లంక, కైతపల్లి, వడ్డీవారి పాలెం, పిరాట్లంక, విశ్వేశ్వరం గ్రామాలకు సంబంధించిన ఎస్టీ పీపుల్స్ కు ఆధార్ ఎన్రోల్మెంట్ సెంటర్ రేపల్లె రూరల్ మండలం చో డాయపాలెం గ్రామంలో ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ఆధార్ కార్డ్ లేని ఎస్టీ సామాజిక వర్గం వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ రాంబాబు, వి.ఆర్. ఓ.సురేష్ సచివాలయ డిజిటల్ అసిస్టెంట్లు, వీఆర్వోలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించిన ఎస్పీ



బాపట్ల, మేజర్‌న్యూస్: చట్టబద్ధంగా అర్జీదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పోలీస్ అధికారులను ఆదేశించారు. నవంబర్ 04 న సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమం ఎస్పీ నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి పోలీస్ ప్రధాన కార్యాలయానికి వచ్చిన ఫిర్యాదీదారుల అర్జీలను ఎస్పీ స్వయంగా స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈరోజు నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, ఆస్తి తగాదాలు, భూ వివాదాలు, ఆర్థిక లావాదేవీ మోసాలు, ఇతర పలు సమస్యలతో మొత్తం 34 మంది అర్జీలను అందజేశారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీలను చట్ట పరిధిలో వేగంగా పరిష్కరించాలని, వృద్ధుల, మహిళల ఫిర్యాదులకు ముఖ్య ప్రాధాన్యతనివ్వాలని ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ప్రతి సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించబడుతుందని, ప్రజలు స్వయంగా వచ్చి తమ సమస్యలను అర్జీల రూపంలో తెలుపవచ్చుని, వాటిని చట్ట పరిధిలో వేగవంతంగా పరిష్కరించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్, పి.జి.ఆర్. ఎస్ ఇంచార్జ్ సీఐ శ్రీనివాసరావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల సమస్యలు పరిష్కరించండి: గోగన ఆది శేషు



బాపట్ల,, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం జిల్లా కలెక్టరేట్ నందు ప్రజా సమస్య పరిష్కార వేదికలో జనసేన పార్టీ దివ్యాంగుల జనసైనికుడు జిల్లా కలెక్టర్ కు దివ్యాంగుల సమస్యలు పరిష్కారానికై అర్జీ అందించారు. అనంతరం మీడియా సమావేశంలో ఆదిశేషు మాట్లాడుతూ బాపట్ల జిల్లా ఏర్పడి రెండు సంవత్సరాలు వెళ్ళిపోయి మూడు సంవత్సరంలోకి అడుగు పెడుతూ ఉన్నది ఈ ఒక్క జిల్లాలో కలెక్టర్ కు అనేకమార్లు దివ్యాంగుల సంక్షేమ శాఖ కార్యాలయం ఏర్పా టు చేయమని వినతి పత్రాలు ఇచ్చి ఉన్నాము ఈరోజు వరకు జిల్లా దివ్యాంగుల సంక్షేమ శాఖ కార్యాలయము ఏర్పాటు చేయలేదు బాపట్ల జిల్లా పరిధిలో ఉన్న దివ్యాం గులందరినీ గుర్తుపెట్టుకుని బాపట్ల జిల్లాలో దివ్యాంగుల సంక్షేమ శాఖ కార్యాలయాన్ని ఏర్పాటు చెయ్యాలని,బాపట్ల జిల్లా పరిధిలోనే ప్రభుత్వ కార్యాలయాల్లో దివ్యాంగుల కొరకు రాంపులు, వీల్ చైర్లు, చదువుకున్న దివ్యాంగులకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు, మున్సిపాలిటీ షాపింగ్ కాంప్లె క్స్లో ఐదు శాతం దివ్యాంగులకు కేటాయించాలని అనిల్ అండ్ కో ఫౌండేషన్ వారితో దివ్యాంగులకు ఉపకరణాలు అందించాలని కలెక్టర్‌ని కోరారు. బాపట్ల తెలుగుదేశం పార్టీ విభిన్న ప్రతిభావంతుల నాయకుడు పాత్రు బాలసుందర్, కర్లపాలెం మండలం దివ్యాంగుల సంఘం నాయకుడు కంది వెంకటరెడ్డి,వీర్రాజు, జానీ భాష, జయ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టాలి: ఎంపీడీవో సుభాని



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: గ్రామాల్లో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపీడీవో షేక్ మహబూబ్ సుభాని అన్నారు. సోమవారం ఆయన కార్యాలయంలో చెరుకుపల్లి మండలంలో ని అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు కి పారిశుధ్య నిర్వహణ పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం మండలం లోని అన్ని గ్రామాలలో ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ కేంద్రాలను వాడుకలోకి తీసుకురావాలి అని ఆయన అన్నారు. నాడెప్ తోట్లు లేని దగ్గర నిర్మాణాలు చేపట్టాలని తెలియచేసారు. ప్రతి ఇంటి నుండి తడి చెత్త, పొడి చెత్త సేకరించుటకు హరిత రాయబారలని నియమించుకోవాలి అని ఆయన అధికారులకు ఆదేశించారు. ప్రతి 15 రోజులకి ఒక సారి గ్రామం లోని మంచి నీటి ట్యాంక్ లను శుభ్రం చేయించాలి, ప్రతి రోజు క్లోరినేషన్ చేయించి తరువాత నే ప్రతి ఇంటికి మంచి నీరు సరఫరా చేయించాలి అని తెలిపారు. అదేవిధంగా 15% ఫైనాన్స్ గ్రాంట్ తో మంజూరు అయిన పనులు వెంటనే మొదలు పెట్టే విధంగా సమావేశంలో అధికారులకు ఆదేశాలు ఇవ్వటం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఈవో పి ఆర్ డ శ్రీనివాస్, అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# నిజాంపట్నంలోఆధార్ కేంద్రం లేక విద్యార్థులు అవస్థలు



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మండలంలో ఆధార్ కేంద్రాలు లేకపోవడంతో విద్యార్థులు, ప్రజలు, పడుతున్న ఇబంది అంతా ఇంతా కాదు ఇటీవల పలుచోట్ల కేవలం విద్యార్థుల కోసం ఆధార్ కేంద్రాలు పెట్టాడు. తీర ప్రాంతం మండల కేంద్రం అయినా నిజాంపట్నంలో మాత్రం ఆధార్ కేంద్రం లేదు 20వేల జనాభా పైచిలుకు కలిగిన మేజర్ పంచాయితీలో మరియు రెండు ప్రభుత్వ గురుకుల పాఠశాలలు, జిల్లా పరిషత్ హై స్కూల్, పదికి పైగా ప్రాథమిక పాఠశాలలు కలిగి వేల సంఖ్యలో ఉన్న విద్యార్థులకు నిజాంపట్నంలో ఆధార్ కేంద్రం లేక విద్యార్థులు, ప్రజలు అవస్థలు పడుతున్నారు. విద్యాసంస్థల్లో 1 వ తరగతి నుండి10 వి తరగతి వరకు ఆపార్ కార్డులు ఇచ్చేందుకు యూ డ్రెస్ యాప్‌లో విద్యార్థి పేరు తండ్రి పేరు లేక తల్లి ఆధార్ నెంబర్ నమోదు చేయాల్సి ఉంటుంది. చాలా చోట్ల ఆధార్లో పేరుకు స్కూల్ యూ డ్రెస్ లో పేరుకు తేడాలున్నాయి వాటిని సరి చేయాల్సి ఉంది అలా చేయాలంటే ఆధార్ కేంద్రం అవసరం గ్రామ సచివలయలో సిబ్బంది ఇటీవల బదిలీ అయ్యారు. సచివాలయాల్లో ఆధార్ కేంద్రం నిర్వహిం చేందుకు అవసరమైన వారి వివరాలు అధికారులు అనుసంధానం చేయలేరు. పర్యవసానంగానే ప్రజలకు తిప్పలు తప్పడం లేదు. కొంతమంది ప్రజలు అత్యవసర పనులు నిమిత్తం ఆధార్ ను క్రమబద్ధీకరించాలని అనుకుంటున్నారు. ఈ విషయంపై సంబంధిత అధికారిణి ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి దృష్టికి తీసుకువెళ్లగా గతంలో నిజాంపట్నం ఒకటవ సచివాలయంలో ఆధార్ కేంద్రం పనిచేసేదని ఇటీవల సచివాలయ ఉద్యోగుల బదిరిలో కార ణంగా డిజి టల్ అసిస్టెంట్ బదిలీపై వెళ్లారని గత నెలలో రెండు రోజు లు స్పెషల్ క్యాంపులపై ఆధార సెంటర్లు నిర్వహించడం జరిగిందన్నారు.

## టీడీపీ పార్టీ శాశ్వత సభ్యత్వం తీసుకున్న కొత్తమాసును అభినందించిన గూడూరి

యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ శాశ్వత సభ్యత్వం 1,00,000 లక్ష రూపాయలు చెల్లించి తెలుగుదేశం పార్టీ శాశ్వత సభ్యత్వం పొందిన కొత్తమాసు సుబ్రహ్మణ్యం అయన యర్రగొండపాలెం యూనిట్ -3 ఇంచార్జి మరియు మాజీ మండల ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు గా కొత్తమాసు సుబ్రహ్మణ్యం పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా



యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు సుబ్రహ్మణ్యంని అభినందించారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుల పాల్గొన్నారు.

## పనబాకను కలిసిన లేళ్ల అప్పయ్య వర్గం



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల మాజీ పార్లమెంట్ సభ్యురాలు నూతన టీటీడీ బోర్డు మెంబర్, మాజీ కేంద్ర మంత్రి పనబాక లక్ష్మి ని విజయవాడ లోని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. కాంగ్రెస్ పార్టీ బాపట్ల నాయకులు లేళ్ళ అప్పయ్య, మద్దిబోయిన తాతయ్య, అసిఫ్, ఆరిఫ్, టీడీపీ పార్టీ నాయకులు మద్దాల డేవిడ్, దెందుకూరు రామచంద్ర రాజు తదితరులు.

## ఘనంగా కార్తీక సోమవారం పూజలు



కర్లపాలెం, మేజర్ న్యూస్: నేనును మరిచిపోయి పరుల సేవకై పాటు పడేవారు ధన్యులవుతారని శ్రీరామకృష్ణ సేవా సమితి నిర్వాహకులు మంతెన సత్యనారాయణరాజుగారు అన్నారు. కర్లపాలెం శ్రీ రామకృష్ణ సేవా సమితి లో కార్తీక సోమవారం పూజలు జరిగాయి. ఈ సందర్భంగా సుప్రభాతం, హారతి, భజన కార్యక్రమాలు నిర్వహించారు.

## నాగేంద్రస్వామికి పూజలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం జాతీయ రహదారి పక్కన ఉన్న నాగేంద్రస్వామి 8 వ వార్షికోత్సవం సందర్భంగా జరిగిన పూజలలో టీడీపీ పార్టీ మండల అధ్యక్షులు ఏపూరి భూపతిరావు, నక్కల వెంకటస్వామిలు పాల్గొన్నారు. భక్తులకు అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాడా శ్రీనివాసరావు, బోయిన ముసలయ్య, మునిపల్లె చిన్న, మద్దిబోయిన బుల్లియ్య ,కమిటీ పెద్దలు సురగాని వీర్లంకయ్య, నర్రావుల శ్రీని వాసరావు, పమి డిబోయిన రవీంద్ర, సింహాద్రి శ్రీనివాసరావు, రమేష్ పాల్గొన్నారు.

## కార్తీక మాసం సందర్భంగా బీచ్‌లో తగు ఏర్పాట్లు



వేటపాలెం, మేజర్‌న్యూస్: వేటపాలెం మండలం అక్కయ్యపాలెం గ్రామపంచాయతీ నందు గల రామాపురం బీచ్‌ను కార్తీక మాసం స్నా నాలకు వచ్చు భక్తుల సౌకర్యార్థం రోడ్డుకి ఇరువైపుల గల ముళ్ళ పొదలను పరిశుభ్రం చేయించడం జరిగినది. రామాపురం బీచ్ నందు ఏర్పా టు చేసిన ఫెసిలిటీ సెంటర్ పరి శీలించి స్నానం చేయు భక్తులు సేఫ్టీని పాటించా లని మరియు పోలీసు వారు ఏర్పాటు చేసిన ఏర్పాటు చేసిన సముద్ర పరిధిని దాటకుండా స్నానం చేయాలని తెలియజేయడం జరిగింది. వేటపాలెం వ్యవసాయ అధికారి ఐ కాశీ విశ్వనాథ్, పోలీస్ సిబ్బంది మరియు విఆర్ఓ ప్రశాంతి పాల్గొన్నారు.



# అగ్రికల్చర్ డిప్లమో గ్రామ వ్యవసాయ సహాయకుల జిల్లా సంఘం ఏకగ్రీవం

ఒంగోలు, మేజర్‌న్యూస్: అగ్రికల్చర్ డిప్లమో గ్రామ వ్యవసాయ సహాయకుల జిల్లా సంఘం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఈ సమావేశం పాదిలి వీరిశెట్టి జూనియర్ మహిళా కాలేజీలో జరిగింది. జిల్లా అధ్యక్షులుగా బత్తుల వెంకటసుబ్బయ్య, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా శ్రీరామ ఏడుకొండలు, గౌరవ జిల్లా అధ్యక్షులుగా జక్కి గణేష్ సాగర్, ఉపాధ్యక్షులుగా ఎం. గౌస్ లాజం, ఎస్‌కె మస్తాన్, వి. సుమంత్, జీ. రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శిగా సిహెచ్ వెంకటేష్, ట్రెజరరీగా కె. సుభాషిణి, జాయింట్ సెక్రటరీగా రాణా ప్రతాప్ నాయక్, బి. నవ్యభారతి, మృధులత, ఎస్‌కె అజారుద్దీన్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా టి. వినోద్ కుమార్, పబ్లిసి సెక్రటరీగా ఎస్‌కె అబీద్, మహిళా సెక్రటరీగా వాని రెడ్డి, ఈసి సభ్యులుగా జీ. సుబ్బారావు, పూసల సుధాకర్, జీ. గంగయ్య, టి. చిరంజీవి, టి. బొర్రయ్య, ఆర్. వంశీ కృష్ణ, పి. సురేష్, ఐ. ప్రావీణ్య, కె. విష్ణు వర్ధన రెడ్డి, కె. శ్రీకాంత్, సిహెచ్ రవి చంద్రలను ఎన్నుకోబడ్డారు. నూతన కమిటీని సభ్యులు అభినందించారు.

## పొగాకు సాగు తగ్గించి ప్రత్యామ్నాయ పంటలు వేసుకోండి

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: రైతులు ప్రస్తుతం అత్యధికంగా పొగాకు సాగు ఎక్కువగా చేస్తున్నారని, పొగాకు సాగు తగ్గించి ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలని ఏడిఏ కె.బాలాజీ నాయక్ రైతులకు సూచించారు. మండలంలోని నూజిల్లపల్లి, మారెళ్ళ గ్రామాల్లో పొగాకు సాగుపై అవగాహన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ రాబోవు రోజుల్లో పొగాకు సాగు వల్ల రైతులకు అమ్మకాలపై ప్రభావం ఎక్కువగా చూపుతుందని తెలిపారు. ప్రభుత్వ సూచనల మేరకు రైతులు పొగాకు సాగుకు ప్రత్యామ్నాయంగా మొక్కజొన్న, మినుము, పెసర, శనగ పంటలు సాగు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం సబ్సిడీపై మినుము, శనగ, పెసర విత్తనాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి ఎండి ఫరూక్, విఏఏలు కె.ఆనందకుమార్, టీ.బాల వెంకటయ్య, ఆదర్శ రైతులు పాల్గొన్నారు.

## సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు గోను రసూల్ రెడ్డి మృతి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కోవిలంపాడు గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు, సి.ఎస్.పురం ప్రాథమిక వ్యవసాయ సహకారపరపతి సంఘం(సొసైటీ) మాజీ అధ్యక్షుడు గోను రసూల్ రెడ్డి సోమవారం మృతి చెందారు. ఇటీవల కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన కోవిలంపాడులోని ఇంటి వద్ద తుదిశ్వాస విడిచారు. గోను రసూల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో వివిధ పదవులు చేపట్టి సొసైటీ అధ్యక్షుడుగా పలువురికి చేయూతనిచ్చి మండలంలోని పలువురు నాయకులు అన్నివర్గాల ప్రజలు అభిమానాన్ని పొంది ప్రజలకు విశేషసేవలు అందించారని ఆయన మృతి పట్ల పలువురు సంతాపం తెలిపారు.

ఈ సందర్భంగా గోను రసూల్ రెడ్డి భౌతికకాయాన్ని పలువురు నాయకులు, అభిమానులు సందర్శించి నివాళులర్పించారు.

## అక్రమంగా మద్యం అమ్మితే కఠిన చర్యలు



దర్శి, మేజర్‌న్యూస్: దర్శి ఎక్సజ్ సర్కిల్ పరిధిలో అక్రమంగా మధ్యం అమ్మితే కఠిన చర్యలు తప్పవని సిఐ కె.శ్రీనివాస రావు హెచ్చరించారు. అక్రమ మద్యం అమ్మకాలను నిరోధించుటలో భాగంగా దర్శి ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కె.శ్రీనివాసరావు ఆధ్వర్యములో కురిచేడు మండలంలోని పడమర గంగవరం గ్రామంలో చేసిన దాడులలో అక్రమంగా మద్యం విక్ర యాలు చేస్తున్న అంకసాని నాగరాజు అను వ్యక్తి వద్ద నుండి 180 యం. యల్ పరిమాణము గల 09 కేరళ మల్టీడ్ ఫైన్ విస్కీ మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. దాడులలో ఎస్ఐ వి.ఆర్ సత్యనారాయణరావు, కాని స్టేబుళ్లు నాగరాజు, సాయిబాబా, సురేష్ బాబు, ఖాసిం పీరాలు పాల్గొన్నారు.

## రైతుల సమస్యలను పరిష్కరించాలి

### ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేత

కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, పెట్టుబడి సాయం రూ.20వేలు అందించాలని,వెలుగొండ ప్రాజెక్టుపనులు పూర్తి చేయాలని కోరుతూ కొనకనమిట్ల సచివాలయంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావుకు సోమవారం ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ఫసలు బీమా ప్రీమియం సొమ్మును ప్రభుత్వమే చెల్లించాలని పేర్కొన్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో ఏపీ రైతు సంఘం కార్యదర్శి పివి కొండయ్య, ఎస్.వెంకటేశ్వర్లు, సిపిఐ కార్యదర్శి కె కోటేశ్వ రావు, నాయకులు సిహెచ్ సిద్దయ్య, వెంకట్ రెడ్డి, బి మాలకొండయ్య, కిష్టయ్య, బి.గురవయ్య, ఎస్ వెలుగొండ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రకాశం అభివృద్ధే అంతిమ లక్ష్యం

**మొదటి పేజీ తరువాయి** అందరూ కలసి పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో వెలిగొండ, గుండ్లకమ్మ, రామతీర్థం ప్రాజెక్ట్ ముఖ్యమైన ప్రాజెక్ట్ వున్నాయని, అందులో ముఖ్యమైన వెలిగొండ ప్రాజెక్ట్‌ను పూర్తీ చేసుకొంటే ప్రకాశం జిల్లాతో పాటు నెల్లూరు, కడప జిల్లాలకు కలిపి మొత్తం 4.50 లక్షల ఎకరాలకు సాగునీరు, సుమారు 22 లక్షల మంది ప్రజలకు తాగు నీరు అందుతుందని మంత్రి తెలిపారు. ప్రకాశం జిల్లాలో 890 దేవాలయాలు, 111 ధార్మిక సంస్థలు వున్నాయని వీటి అన్నింటికీ కమిటీలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుచున్నదని మంత్రి తెలిపారు. జిల్లాలో సర్వీసు ఈనాం భూములు అన్యాక్రాంతం కాకుండా అన్నీ చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. దేవాదాయ శాఖకు సంబంధించి లీజు ద్వారా జిల్లాకు 2023-24 సంవత్సరంలో 8.58 కోట్ల రూపాయల ఆదాయం వచ్చిందన్నారు. ప్రకాశం జిల్లాను అన్నీ రంగాల్లో అభివృద్ధి పదంలో ముందు నిలిపేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు సమిష్టిగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.

### అతిథిగృహాలను ఆధునీకరించాలి: దామచర్ల సత్య




ఎపి మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య జిల్లాలో అన్ని ప్రభుత్వ అతిధి గృహాలు దెబ్బతిన్నాయని, వాటిని ఆధునీకరించాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే ప్రభుత్వ కార్యాలయాలు కూడా చాలా వరకు దెబ్బతిన్నాయని, వాటిని కూడా ఆధునీకరించాల్సిన పరిస్థితి వుందని జిల్లా ఇంచార్జి మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.

### ఒంగోలు డైయిరీని పునరుద్దరించాలి: నూకసాని బాలాజీ



రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ మాట్లాడుతూ పాలేరు, బింగినిపల్లి చెరువులకు సంబంధించి వాటి స్టోరేజి సామర్థ్యాన్ని పెంపొందించాల్సిన అవసరం వుందని, అందుకు అనుగుణంగా ఇరిగేషన్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఒంగోలు డైయిరీని పునర్ధరించాల్సిన అవసరం ఉందన్నారు.

### ఒంగోలు జాతి ఆవులు, ఎద్దులను వృద్ధి చేసుకోవాలి: లంకా దినకర్

20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్ మాట్లా డుతూ ప్రకాశం జిల్లా జీవనాడి అయిన వెలిగొండ ప్రాజెక్టును త్వరగా పూర్తీ చేయుటకు ప్రణాళికాబద్దంగా ముందుకు పోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందిన ఒంగోలు జాతి ఆవులను, ఎద్దులను వృద్ధి చేసుకోవాల్సిన అవసరం వుందని ఇంచార్జి మ్మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.



### జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలి: ఎమ్మెల్సీ మాధవరావు



శాసన మండలి సభ్యులు తూమాటి మాధవరావు మాట్లాడుతూ జిల్లాను వ్యవసాయ రంగంతో పాటు పారిశ్రామికంగా అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

### టిడ్కో గృహాలను లబ్ధిదారులకు కేటాయించాలి: ఎమ్మెల్యే దామచర్ల




ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధనరావు మాట్లాడుతూ నగరంలోని పోతూరాజు కాలువ ఆధునీకరణకు 2014-19లో రూ.89 కోట్లతో ప్రతిపాదనలు తయారు చేయగా 2019లో గత ప్రభుత్వం రివర్స్ టెండర్ పేరుతో రూ 62 కోట్లతో పనులు చేపట్టి 42 కోట్లు డ్రా చేయడం జరిగిందని, దీనిపై సమగ్ర విచారణ చేపట్టాలని ఇంచార్జి మంత్రిని కోరారు. అలాగే టిడ్కో ఇళ్ళు దాదాపు 80 శాతం పనులు పూర్తి కావడం జరిగిందని, సంబంధిత లబ్దిదారులకు ఈ గృహాలపై రుణాలు కూడా మంజూరు చేయడం జరిగిందని, వీరికి ఇళ్ళ నిర్మాణాలు పూర్తి చేసి ఇవ్వగ పోగా తీసుకున్న రుణాలకు నెల నెలా బ్యాంకులకు వడ్డీ కట్టుచున్నారని, టిడ్కో ఇళ్ళు త్వరగా పూర్తి చేసి లబ్దిదారులకు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రకాశం జిల్లాలో ఎయిర్ పోర్ట్ నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని, అలాగే ఒంగోలు నగరంలో తాగునీటి సమస్యను పరిష్కరించాల్సిన అవసరం వుందని, అలాగే రిమ్స్‌లో దంత వైద్య కళాశాలను మంజూరు చేయడంతో పాటు నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజి సిస్టంను ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఇంచార్జి మంత్రిని కోరారు.

### రిజిస్ట్రేషన్ ప్రక్రియలో సమస్యలు లేకుండా చూడాలి: ఎమ్మెల్యే ముత్తుముల



గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో చాలా గ్రామాల్లో భూములను దేవాదాయ భూములుగా నమోదు చేయడం జరిగిందని, దాంతో ఆ భూముల రిజిస్ట్రేషన్ సమయంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమస్యను పరిష్కరించాలని ఇంచార్జి మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. అలాగే నియోజకవర్గ పరిధిలో అనేక చెరువులకు పుడిక తీయాల్సిన అవసరం వుందని సమావేశంలో మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.

### భూ ఆక్రమణ కేసులను నిగ్గు తేల్చాలి: ఎమ్మెల్యే కందుల



మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో ఎక్కువ భూ ఆక్రమణ కేసులు నమోదు కావడం జరిగిందని, వీటిని సమగ్రంగా పరిశీలించి భాధితులకు న్యాయం చేయాల్సిన అవసరం వుందని, అలాగే తాగునీటి సమస్య కూడా ఎక్కువగా వుందని, వెనుకబడిన ఈ ప్రాంతంలో ఈబిసి సర్టిఫికేట్ జారిలో వారి ఆర్థిక స్తోమతను దృష్టిలో వుంచుకొని జారి చేయాల్సిన అవసరం వుందని నారాయణ రెడ్డి, ఇంచార్జి మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.

### సిసి రోడ్లు, సైడు కాలువల నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వాలి: ఎమ్మెల్యే బీఎన్



ఎస్.ఎస్.పాడు ఎమ్మెల్యే బి.ఎన్ విజయకుమార్ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో చేపట్టిన సిసి రోడ్లు, సైడు కాలువలు నిర్మాణంలో నియోజక వర్గానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అలాగే పెర్నిమిట్ట వద్ద గల 187 ఎకరాల చెరువు వుందని, ఈ చెరువును సమ్మర్ స్టోరేజి ట్యాంకుగా అభివృద్ధి చేయాల్సిన అవసరం వుందని విజయ కుమార్, ఇంచార్జి మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు. పొదుపు సంఘాల్లో రుణాలకు సంబంధించి అనేక అవకతవకలు జరిగాయని, వీటిపై సమగ్రంగా విచారణ చేపట్టాలని కోరారు.

### తాళ్ళూరు రహదారిపై బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేయాలి: ఎమ్మెల్యే బూచేపల్లి




దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ తాళ్ళూరుకు వెళ్ళే రహదారిపై చేపట్టిన బ్రిడ్జి నిర్మాణం త్వరగా పుర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని, అలాగే సచివాలయాలు, ఆర్.బి.కేల నిర్మాణాలకు సంబంధించి పెండింగ్‌లో బిల్లులు త్వరగా చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఇంచార్జి మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. మొగలిగుంట ట్యాంక్ పనులు త్వరగా పూర్తీ చేసేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

### భూగర్భ జలాలు పెంపునకు చర్యలు చేపట్టాలి: ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర



కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో వున్న చెరువులను స్తిరీకరించాల్సిన అవసరం వుందని, తద్వారా ఈ ప్రాంతంలో భూగర్భ జలాలు పెరిగే అవకాశం వుందన్నారు.

### తాగునీటి సమస్యను పరిష్కరించాలి: ఎమ్మెల్యే తాటిపర్తి



యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో తాగునీటి సమస్య ఎక్కువగా వుందని, త్వరగా వెలిగొండ ప్రాజెక్ట్‌ను పూర్తిచేసిన ఈ ప్రాంత ప్రజల తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్‌పి దామోదర్, మార్కాపురం సబ్ కలెక్టర్ సహదీత్ వెంకట త్రివినాగ్ జిల్లా రెవెన్యు అధికారి చైనా ఓబులేసు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# ఇరువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి అందజేత





వేమూరు(భట్టిప్రోలు), మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చుండూరు మండలం ఆలపాడు గ్రామానికి చెందిన నీలం వసంతి మరియు వేమూరు మండలం చావలి గ్రామానికి చెందిన కనపర్తి ప్రేమలతలు అనారోగ్య సమస్యలతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొంది ఉన్నారు.చికిత్స కోసం అయిన బిల్ ను వేమూరు నియోజక వర్గ శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు వారి రిఫరెన్స్ లెటర్ ద్వారా సీఎంఆర్‌ఎఫ్ కార్యాలయానికి పంపించారు.తదుపరి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చెక్కు రూపం లో నీలం వసంతకు రూ 40,000 లు,కనపర్తి ప్రేమలత కు రూ 23,920లు మంజూరు చేసి ఉన్నారు.మంజూరు అయిన మొత్తాన్ని వారి కుటుంబ సభ్యులకు చెక్కు రూపంలో మాజీ మంత్రి, వేమూరు శాసనసభ్యులు ఆనందబాబు అందించారు.

# భైరవకోనలో దద్దాల దంపతుల ప్రత్యేకపూజలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోనలో కార్తీకమాసం మొదటి సోమవారం సందర్భంగా కనిగిరి వైసీపీ ఇంచార్జి డాక్టర్ దద్దాల నారాయణ మంజుభార్గవి దంపతులు కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలుచేశారు. ఈ సందర్భంగా దద్దాల దంపతులు ముందుగా స్థానిక జలపాతం వీక్షించి అనంతరం దేవస్థానం ఆవరణలో కార్తీకదీపాలు వెలిగించి శ్రీత్రిముఖ దుర్గాంబ అమ్మవారు, కాలభైరవేశ్వరస్వామి,నగరేశ్వరస్వామి,ఇతర శివలింగాలను దర్శించుకుని పంచామృత అభిషేకం కుంకుమార్చన పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈసందర్భంగా దేవస్థానం అర్చకులు దద్దాల నారాయణ మంజుభార్గవి దంపతులను దేవస్థానం శేషవస్త్రంతో సత్కరించి ఆశీర్వదించారు. అదేవిధంగా ఆదివారం కార్తీకమాసం మొదటి సోమవారం కావడంతో ఉదయం అర్చకులు అమ్మవారు స్వామివార్లను విశేష అలంకరణలు చేసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పర్యాటకులు, మాలధారణ స్వాములు అధికసంఖ్యలో పాల్గొని పూజలుచేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా దేవస్థానం ఇఓ వంశీ కృష్ణారెడ్డి సూచనలతో సిబ్బంది అన్ని వసతులు కల్పించారు. ఈ పూజా కార్యక్రమంలో దద్దాల నారాయణ దంపతులు, భక్తులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న కలెక్టర్ మురళి



బాపట్ల మేజర్‌న్యూస్: కుటుంబానికి ఆధారమైన కొడుకు ఉద్యోగం చేస్తూ అకస్మాత్తుగా మృతి చెందిన కుటుంబానికి కలెక్టర్ అండగా నిలిచారు. వివరాల్లోకి వెళితే కర్లపాలెం మండలం పేరలి పంచాయతీ పాతపాలెం కు చెందిన దోమతోటి విజయమ్మ కుమారుడు సందీప్ విద్యుత్ శాఖ లైన్ మాన్ కి సహాయకుడిగా పనిచేస్తూ విద్యుత్ షాక్ తగిలి 2022 నవంబర్ నెలలో మృతి చెందాడు. కుటుంబానికి ఆధారంగా ఉన్న కుమారుడు మృతి చెందడంతో కుటుంబం అంతా ఆర్థిక భారంతో కృంగిపోయింది. బ్రతకటం కష్టంగా మారడంతో పాటు ఆర్థిక సమస్యలు రోజురోజుకి వెంటాడుతున్నాయి. సహాయం కోసం స్పందనలో అనేక అర్జీలు ఇచ్చి విన్నవించుకున్నా ఫలితం శూన్యం. ఈ నేపథ్యంలో 15 రోజుల క్రితం జిల్లా కలెక్టర్ జే వెంకట మురళికి విజయమ్మ తన ధీన గాధ చెప్పుకుంటూ అర్జీ అందజేశారు. మానవతా దృక్పథంతో స్పందించిన జిల్లా కలెక్టర్ వెంటనే విద్యుత్ శాఖలో పనిచేస్తున్న తన స్నేహితునికి విషయం చెప్పి ఆర్థిక సాయం అందించాలని కోరారు. 15 రోజుల వ్యవధిలోనే విజయమ్మ కుటుంబానికి రూ.5 లక్షల నగదు ఆర్థిక సాయం అందించి ఉద్యోగ భద్రత కల్పించారు. దీంతో ఆ కుటుంబం ఆనందానికి అవధులు లేవు. దీనిలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ వెంకట మురళికి కృతజ్ఞతగా చిరుకానుకను అందించి వారి ఆనందాన్ని పంచుకు న్నారు. మానవత్వంతో కలెక్టర్ చూపిన చొరవ అందించిన సహకారం మరువలేనివని జిల్లా కలెక్టర్ కు ప్రశంస లు వెలివెత్తుతున్నాయి. జిల్లా కలెక్టర్ విధి నిర్వహణలో కచ్చితత్వం ఆపదలో ఉన్నవారికి ఆపన్న హస్తం అందించడంలో తనకు తానే సాటి అని నిరూపించుకున్నారు.

# మహిళా నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా చేయాలి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల పరిధిలో నిరక్షరాస్యులుగా గుర్తించిన 560 మంది మహిళలను అక్షరాస్యులుగా చేయాల్సిన బాధ్యత'ఉల్లాస్'విద్యా వాలంటీర్లపై ఉన్నదని మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు దావూరి వెంకట లలిత మల్లేశ్వర రావు తెలిపారు. సోమవారం స్థానిక మండల ప్రజా పరిషత్ సమావేశ హాలు నందు మండల పరిధిలో గుర్తిం చిన"ఉల్లాస్" విద్యావాలంటీర్లు 56 మందికి ఎంపీడీవో ఎస్.వెంకటరమణ అద్యక్షలుని శిక్షగా కార్యక్రమం ప్రారంభించడం జరిగింది.ఈ శిక్షగా కార్యక్రమానికి ముఖ్య అథు లుగా హాజరైన ఎంపీపీ మాట్లాడుతూ మండల పరిధిలోని నిరక్ష రస్యులైన మహిళలను గుర్తించి అక్షరాస్యులుగా మా ర్చి 5 వ తేది లోపు తీర్చిదిద్దాలని తెలియజేశారు.జెడ్ పిటిసి తిరువీధుల ఉదయభాస్కరి బాలాజీ మాట్లాడుతూ వాల ంటీర్లు అందరూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల న్నారు. ఎంపీడీవో మాట్లా డుతూ మన మండలాన్ని కేరళ రాష్ట్రంలో ఉన్న ప్రజల అక్షరాశ్యతతో సమంగా తీసుకు వెళ్ళా లన్నారు.తహసీ ల్దారు మేకా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి మహిళ అక్షరాలైతే ఆకుటుంబం,గ్రామం, మండలం, జిల్లా రాష్ట్రం వర్ధిల్లుతాయని చెప్పారు.వయోజన విద్య సూ పర్వైజర్ సి.హెచ్.శివరాం ప్రసాద్ మాట్లాడుతూ వాలం టీర్లు అందరూ నిరక్షరాస్యులైన మహిళలందరి ని మార్చి ఐదవ తేదీ నాటికి వ్రాత పరిక్షవ్రాసే విధంగా సింద్ధం చెయ్యాలన్నారు.నవంబర్ 20వ తేదీ నుండి 2025 మార్చి 5వ తేదీ వరకు సాయంత్రం ఐదు గంటల నుండి 7 గంటల వరకు వాలంటీర్లు విధిని నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో ఈఓపి ఆర్ డి టి ఊహారాణి,ఏసిపి రమా దేవి,స్థానిక ఏపిఎం గుడిమెట్ల శ్రీమన్నారాయణ,ఐ సి డి ఎస్ సూపర్ వైజరు ఎం ఈ ఓ,మండల సమాఖ్య అధ్యక్షరాలు జాలాది ధనలక్ష్మి సీసీలు,ఎం ఎస్ ఏ ల వివో ఏలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

# పీజీఆర్‌ఎస్‌పై అధికారులలో నిర్లిప్తత ఉండరాదు



బాపట్ల, మేజర్‌న్యూస్: పీజీఆర్ఎస్ పై అధికారులలో నిర్లిప్తత ఉండరాదన్నారు.ప్రజల సమస్యలను పరిష్కరించడంపై అధికారులు అధిక ప్రాధాన్యత చూపాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్ నందు జరిగింది. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితులు వినతి పత్రాల ద్వారా తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తెచ్చారు. తన పరిధిలోని వాటికి జిల్లా కలెక్టర్ తక్షణమే పరిష్కార మార్గం చూపుగా, కొన్నిటిని పరిశీలన, మరికొన్నిటిని విచారించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.మిగిలినవి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. పీజీఆర్ఎస్ లో రెవిన్యూ, డి ఆర్ డిఏ ,పోలీస్, మార్కెటింగ్ ఇరిగేషన్ తదితర శాఖలకు సంబంధించి 140 అర్జీలు నమోదయ్యాయి. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను నాణ్యతతో పరిష్కరించాలని కలెక్టర్ చెప్పారు. పీజీఆర్ఎస్‌పై అధికారులలో నిర్లిప్తత ఉండరాదన్నారు.అధికారులు చిత్తశుద్ధితో పనిచేస్తేనే మంచి ఫలితాలు వస్తాయన్నారు. ప్రజలనుంచి సంతృప్తి స్థాయి పెరుగుతుందని స్పష్టం చేశారు. జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, ఆర్డీవో గ్లోరియా, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులను ఇబ్బంది పెడుతున్న ఫీల్డ్ ఆఫీసర్

- డబ్బులు ఇస్తేనే బిల్లులు పెడతాం
- నీ ఇష్టం వచ్చిన వారికి చెప్పుకో అంటున్న ఫీల్డ్ ఆఫీసర్





తర్లుపాడు, మేజర్‌న్యూస్: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిస్టాత్మకంగా రైతులకు మేలు చెయ్యాలని ఉద్దేశంతో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా హార్టీ కల్చర్ మొక్కలను పెంచి రైతులకు మేలు చేకూర్చాలని ప్రభుత్వాలు కృషిచేస్తుంటే మరో పక్క అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు విషయానికి వస్తే తర్లుపాడు మండలం లక్ష్మక్కపల్లి గ్రామం లో కంది సుబ్బమ్మ , కంది వెంకటేశ్వర రెడ్డి 10/1 3.90 సెంట్ల భూమిలో సదరు రైతు మహాత్మా గాంధీ ఉపాధి పథకం ద్వారా ఫీల్డ్ ఆఫీసర్ రామకృష్ణరెడ్డి ఎస్టిమేషన్ ఎపించి 350 బత్తాయి మొక్కలను మంజూరు చేయగా రైతు తమ పొలం లో ఆగస్టు నెలలో 350 మొక్కలు నాటారు 21/8/2024 నా జాబ్ కార్డుద్వారా ఉపాధి కూలీలకు 21వేలు డబ్బులు తమ ఖాతలకు జమ అవ్వగా, మొక్కలకు ప్లాంటేషన్, ఫిట్టింగ్, మొక్కలకు, మొక్కలు ట్రాన్స్పోర్ట్ కు వాటికి బిల్లులు పెట్టమని కలుజువ్వ లపాడు ఫీల్డ్ ఆఫీసర్ పల్లపోతుల రామకృష్ణరెడ్డి నీ సద రు రైతు కంది వెంకటేశ్వరరెడ్డి పలు మార్లు అడుగగా పట్టించుకోవట్లేదని రైతు ఆవేదన వ్యక్తం చేశారు, జిల్లా ఆఫీసర్, తర్లుపాడు ఎపిఓ తమ పొలం లోని మొక్కలని సందర్శించి 350 మొక్కలు బతకటం తో ఫీల్డ్ ఆఫీసర్ కి మిగిలిన బిల్లులు పెట్టమని సిఫార్సు చేసారని రైతు తెలిపారు అయినను ఫీల్డ్ ఆఫీసర్ పల్లపోతుల రామకృష్ణరెడ్డి బిల్లు పెట్టకుండా ఇబ్బందులకు గురించేస్తున్నారని, డబ్బులు ఇస్తేనే బిల్లులు పెడతాం అని డిమాండ్ చేస్తున్నాడని రైతు తెలిపారు,ఏమి చేసుకుంటావో చేసుకో బిల్లు పెట్టను అని రైతు పై ఆగ్రహం చెందుతున్నాడని రైతు కంది వెంకటేశ్వర రెడ్డి తెలిపారు ఇకనైన సంబంధిత అధికారులు స్పందించి బిల్లు పడేలా చర్యలు తెసుకోవాలని రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను సత్వరం పరిష్కరించండి



రేపల్లే, మేజర్‌న్యూస్: ప్రజా సమస్యల పరిష్కార వేదిక గర్జులను సత్వర పరిష్కరించాలని రేపల్లె ఆర్డిఓ రామ లక్ష్మి అధికారులకు సూచించారు. సోమవారం ప్రజా సమస్యలు పరిష్కార వేదిక కార్యక్రమం రేపల్లె ఆర్డిఓ రామలక్ష్మి అధ్యక్షతన ఆర్డిఓ కార్యాలయంలో జరిగింది. ఈ వేదికలో మొత్తం ఐదు అర్జీలు వచ్చాయని ఆర్డిఓ తెలిపారు. రేపల్లె టౌన్ కాపురాస్తుడైన షేక్.ఆరీవుల్ల అను వారు వారికి గల భూమిని సర్వే నెం : 142-5 ను 22 లిస్ట్ నుండి తొలగిం చవలసింది గా కోరుతూ ఒకటి, గుంటూరు జిల్లా అరండల్ పేట, కాపురస్తుడు బెరక నరసింహారావు కుమారుడు బెరక శ్రీనివాసరావు అను వారు ఆక్రమణకు గురైన భూమిని తనకు తిరిగి ఇప్పించవలసిందిగా కోరుతూ,రేపల్లె పట్టణాభివృద్ధి సంఘం కార్యదర్శి సీ.వీ. మోహన్ రావు ప్రభుత్వ ఆసు పత్రి లో ఆక్సిజన్ ప్లాంటు మరమ్మత్తులు తక్షణం చేయించి రోగులకు మెరుగైన వైద్య సౌకర్యం కల్పించవలసిందిగా ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారని తెలిపారు.రేపల్లె పట్టణం కాపు రస్తుడైన పి.రవి అనువారు బిపిటి 20240 9234424 నెంబ ర్ తో ఒక అర్జీని దాఖలు చేసి ఉన్నానని, అర్జీని పరిశీలన చేసి పరిష్కారం చూపవలసినదిగా కోరుతూ,గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అప్లికేషన్స్ ను ప్రతి తాసిల్దార్ వారి కార్యాలయం నందు నమోదు చేయించవలసినదిగా కోరుతూ , మొత్తం 5 అర్జీలు వచ్చినట్లు రేపల్లె రెవెన్యూ డివిజనల్ అధికారి ఎన్ రామలక్ష్మి తెలిపారు. వీటిని సంబంధిత అధికారులకు సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేసినట్లు ఆమె తెలిపారు. అర్జీలు పునరావృతం కాకుండా సంబంధిత శాఖల అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని ఆర్డిఓ అధికారులకు సూచించారు.

# రాష్ట్రస్థాయి పోటీల్లో భట్టిప్రోలు ఏపీఎం గుడిమెట్ల



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: రాష్ట్రస్థాయిలో జరుగనున్న ఉద్యోగుల షటిల్ బ్యాట్మెంటన్ పోటీలలో పాల్గొనేందుకు భట్టిప్రోలు మండలం నుండి ఏపీఎం గుడిమెట్ల శ్రీమన్నారాయణ ప్రాతినిధ్యం వహించనున్నట్లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆదివారం చీరాలలోని డి.ఎస్.ఎ. ఇండోర్ స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి పోటీలలో బాపట్ల జిల్లాకు చెందిన ఆరుగురు ఉద్యో గులు రాష్ట్రస్థాయికి అర్హత సాధించినట్లు ఆయన తెలిపారు. అండర్ 45 విభాగంలో జె.పాంగులూరు మండలానికి చెందిన కె.జాకబ్, చందోలు మండలానికి చెందిన డి.హరికిరణ్,అమృతలూరు మండలానికి చెందిన ఎం.రవికాంత్ ఎంపికయ్యారన్నారు.అదేవిధంగా అప్పర్ 45 విభాగంలో చిన్నగంజాం మండలానికి చెందిన డి.హరి పురుషోత్తం,చీరాల మండలానికి చెందిన ఎల్ మురళితో పాటు భట్టిప్రోలు మండలానికి చెందిన గుడి మెట్ల శ్రీమన్నారాయణ ఎంపికైనట్లు వివరించారు.వీరు త్వరలో విజయవాడలో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీ లలో పాల్గొంటారని ఆయన తెలిపారు. భట్టిప్రోలు మం డలానికి చెందిన ఉద్యోగి శ్రీమన్నారాయణ రాష్ట్ర స్థాయి లో కూడా గెలుపొంది జాతీయస్థాయికి వెళ్లాలని ఆశిద్దాం!

# ప్రజలందరు చల్లగా ఉండాలి: గొట్టిపాటి లక్ష్మి





దర్శి మేజర్‌న్యూస్: పార్వతి పరమేశ్వరుని దయ తో ప్రజలందరు చల్లంగావుండాలని దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ పూజలు నిర్వహించారు. కార్తీక మాసం మొదటి సోమవారం శ్రీశైలం భ్రమరాంభా మల్లిఖార్జున స్వామి పార్వతి - పరమేశ్వర్లు లను దర్శించుకొని దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ - డాక్టర్ కడియాల లలిత్ సాగర్,కుమారులు అక్షయ్ నందఅభయ్ వర్ధన్ , మాజీ ఎమెల్యే గొట్టిపాటి నరసయ్య సతి మణి పద్మ, కుటుంబ సభ్యులు పూజలు నిర్వహించారు.దర్శి నియోజకవర్గ పజానీకానికి కార్తీక మాసం శుభాకాంక్షలు తెలియజేసారు. దర్శి ప్రాంత ప్రజలు అభివృద్ధి చెందాలని కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రం సర్వోతో ముఖాభివృద్ధి సాధించి అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.

ఈ ఏడాది ప్రజలకు అన్ని రంగాలలో మంచి జరగాలని ఆకాంక్షిస్తూ ప్రజలు సుఖశాంతులతో జీవించాలని శ్రీశైలం మల్లికార్జున స్వామిని వేడుకున్నారు.



# ఘనంగా యశ్వంత్ మణికంఠ, వైష్ణవిల జన్మదిన వేడుకలు

## ఉమా మనోవికాస కేంద్రంలో విద్యార్ధులకు అల్పాహారం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : అమెరికాలో స్థిరపడిన నూకసాని నాగేశ్వరరావు, అరుణకుమారి దంపతుల కుమారుడు యశ్వంత్ మణికంఠ, కుమార్తె వైష్ణవిల పుట్టిన రోజు వేడుకలను సోమవారం వారి పెదనాన్న హైకోర్టు న్యాయవాది మేకల రామ్మూర్తి ఒంగోలులో ఘనంగా నిర్వహించారు. నగరంలోని ఉమా మనోవికాస కేంద్రంలో విద్యార్ధులకు ఉదయం అల్పాహారం ఏర్పాటు చేశారు. మేకల రామ్మూర్తి స్వహస్తాలతో విద్యార్ధులకు అల్పాహారం అందజేశారు. అల్పాహారం ఏర్పాటు చేయటానికి గల కారణాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా యశ్వంత్ మణికంఠ, వైష్ణవిలకు పుట్టినరోజు శుభాకాంక్షలను తెలియజేశారు. ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంఎంఆర్ ఫౌండేషన్ అధినేత మక్కెన థామస్, తదితరులు ఉన్నారు.

# మోడీ నియంతృత్వ పోకడలను ప్రతిఘటిద్దాం



## 26న ఒంగోలు సాంస్కృతిక సమ్మేళనంను జయప్రదం చేయాలి

### సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : దేశంలో రైతాంగం, ప్రజల పట్ల ప్రధాని మోడీ అనుసరిస్తున్న నియంతృత్వ పోకడలను ప్రతిఘటించాలని సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు పిలుపునిచ్చారు. దేశం ఆర్థికాభివృద్ధిలో చైనా కంటే ముందు ఉందని ప్రసార మాధ్యమాల ద్వారా ప్రధాని ప్రగల్బాలు పలుకుతున్నారని, దేశంలోని రైతాంగానికి అన్ని వర్గాల ప్రజలు అండగా ఉండాలని ఆయన కోరారు. ఒంగోలు సిపిఐ కార్యాలయం మల్లయ్య లింగం భవన్లో ఈనెల 26వ తేదీ జరగనున్న సాంస్కృతిక సమ్మేళనంపై రచయితలు, కవులు, ప్రజా నాట్యమండలి వంటి సాంస్కృతిక సంస్థల ప్రతినిధులతో సోమవారం ముందస్తు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చుండూరి రంగారావు మాట్లాడుతూ దేశంలోని సంపదను 13 శాతం ఉన్న కార్పొరేట్ సంస్థలకు ప్రధాని మోడీ దోచి పెడుతునార్ని రన్నారు. దేశం ఆర్థికాభివృద్ధిలో చైనా కంటే మెరుగైన స్థితిలో ఉన్నట్లు ప్రగల్భాలు ప్రసార మాధ్యమాల ద్వారా చెబుతున్నారన్నారు. ఇటువంటి వాటిని ప్రజలు నమ్మవద్దని సూచించారు. రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వం నిర్బంధాలపై సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల ఐక్యవేదిక అధ్వర్యంలో ఈనెల 26న ఒంగోలులో సాంస్కృతిక సమ్మేళనం జరుగుతుందన్నారు, కవులు, రచయితలు, ప్రజా సంఘాలు, ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ప్రజానాట్యమండలి రాష్ట్ర గౌరవాధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై కళారూపాల ద్వారా ప్రజలను చైతన్యం చేయటం సంతోషంగా ఉందన్నారు. కళలు ప్రయోజనం, ప్రజలను చైతన్యపరిచేందుకు ప్రజా నాట్యమండలి ఏర్పాటయిందన్నారు. అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు చొప్పర జాలన్న మాట్లాడుతూ సాంస్కృతిక సమ్మేళనంలో ర్యాలీ చేపడితే ఒక కళారూపం, సభలో ఒకదృశ్య రూపకం వేస్తామన్నారు. ఎపి ప్రజా నాట్యమండలి జిల్లా నాయకులు ఆర్.రామకృష్ణ మాట్లాడుతూ ప్రముఖ రచయిత పాటిబండ్ల ఆనందరావు రైతుకు సంబంధించిన నాటకానికి తాము సహకరిస్తామన్నారు. సభ సమయం, కళారూపాల ప్రదర్శనకు కేటాయించే సమయం తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు పెంట్యాల హనుమంతరావు మాట్లాడుతూ కళారూపాల ద్వారా ప్రజలలో చైతన్యం పెరుగు తుందని, సాంస్కృతిక సమ్మేళనం కార్యక్రమానికి సహకరిస్తామన్నారు. సమావేశంలో ఆంధ్రప్రదేశ్ పౌరాణిక కళాకారుల సంఘం నాయకులు మిట్నసల శాంతారావు, మిడసల మల్లికార్జునరావు, పండు క్రియేషన్స్ శేషయ్య, విశ్రాంత బ్యాంక్ మేనేజర్ కనమాల రాఘవులు, రెడ్ స్టార్ జిల్లా నాయకులు భీమవరపు సుబ్బారావు, సీఎన్ఎం కళాకారులు జ్యోతి, సురేఖ, విశ్రాంత ఫిజికల్ డైరెక్టర్, కళాకారులు సూడనగుంట హరిబాబు పాల్గొన్నారు.

# అధికారులతో ఎమ్మెల్యే కొండయ్య సమీక్ష సమావేశం



బాపట్ల జిల్లా చీరాల, మేజర్‌న్యూస్ : చీరాల బైపాస్‌లోని తెలుగుదేశం క్యాంపు కార్యాలయంలో సోమవారం నియోజకవర్గ అధికారులతో చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండయ్య మాట్లాడుతూ.. పెండింగ్ లో ఉన్న పలు అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు అనంతరం వాటిపై చర్చించారు.ఈ కార్యక్రమంలో చీరాల మున్సిపల్ కమిషనర్, అబ్దుల్ రషీద్,చీరాల తహసీల్దార్ గోపికృష్ణ వేటపాలెం తహసీల్దార్ పార్వతి, ఎండిఓ ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు పెద్దారవీడు జడ్.పి హైస్కూల్ విద్యార్థుల ఎంపిక



పెద్దారవీడు, మేజర్‌న్యూస్. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికయ్యా రని ప్రధానోపాధ్యాయురాలు ఎం.కనకదుర్గ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఈనెల 2వ తేదిన చీమకుర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన అండర్ - 14, అండర్ - 17 బాల బాలికల విభాగంలో పాఠశాల తరపున పాల్గొన్న జి.చరణ్య, జి.వైష్ణవి, జి.ప్రత్యూషా రెడ్డి, జి.పావని, వి.వెంకటేశ్వర్లు, ఎం.విజయ కాంత్, ఎం.సుభాష్ నాయుడులు అత్యంత ప్రతిభ కనప రిచటంతో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. వీరు ప్రకాశం జిల్లా జట్టు తరపున ఈ నెల 6, 7, 8 తేదిలతో పాటు ఇదే నెలలో 29, 30 తేదీలలో తూర్పు గోదావరి జిల్లా బిక్కవోలులో జరిగే పోటీలలో పాల్గొంటున్నారని తెలిపారు.

ఈ పోటీలకు ఎంపికైన విద్యార్థినీ విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు ఎం. కనకదుర్గ, ఎస్.ఎం.సి చైర్మన్ జి.శివ శంకర్ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయుడు పి.దామోదర రెడ్డి ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది, పాఠశాల విద్యార్థులతో పాటు గ్రామస్తులు అభినందించారు.

# ది గుంటూరు కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ప్రారంభోత్సవంలో ఇమ్మడి కాశీనాథ్



మార్కాపురం, మేజర్ న్యూస్. ప్రకాశం జిల్లా మార్కాపురం పట్టణం నందు ది గుంటూరు కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ నూతన బ్రాంచ్ ప్రారంభోత్సవానికి జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరైన జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్. ఈ కార్యక్రమంలో టీడీపీ మార్కాపురం నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ ఇంచార్జ్ కందుల రామిరెడ్డి, జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి బొందిలి కాశీరామ్‌సింగ్, జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసులు రావు, పరమేశ్వరరెడ్డి, పిన్నెబోయిన శ్రీనివాసులు, జిల్లా ప్రోగ్రామ్ కమిటీ సభ్యులు ఆవుల వెంకట్ వీరిశెట్టి శ్రీనివాసులు, బొందిలి శివ సింగ్, దుగ్గి రామిరెడ్డి మరియు జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీనివాస్ యాదవ్‌ను కార్యాలయానికి ఆహ్వానించిన ఇమ్మడి కాశీనాథ్



మార్కాపురం, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ కార్యాలయానికి మొదటిసారి విచ్చేసిన జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ ని స్వాగతించిన జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ . ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొందిలి కాశీరామ్ సింగ్, జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసులురావు, పిన్నెబోయిన శ్రీనివాసులు, పి.ఎల్.పి యాదవ్, పి.నాగార్జున యాదవ్, బెల్లంకొండ రామకృష్ణ, ఐతా సుబ్బిశెట్టి, తిరుపతయ్య, మట్టం శ్రీను, జిల్లా బెల్లంకొండ గోపి, దుగ్గి రామిరెడ్డి, ప్రోగ్రామ్ కమిటీ సభ్యులు వీరిశెట్టి శ్రీనివాసులు, బొందిలి శివ సింగ్ షఫీ, ఆదిత్య, ఆది నారాయణ, అరుణ్, పిచ్చయ్య, శివ క్రిష్ణ మరియు జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆటల పోటీల్లో విజేతగా నిలిచిన విజ్ఞాన భారతి విద్యార్థి



చీరాల, మేజర్‌న్యూస్: చీరాల విజ్ఞాన భారతి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న భారతీ డిగ్రీ కళాశాల బీఎస్సీ ద్వితీయ సంవత్సరం విద్యార్థి కీర్తి మహేష్ (అక్కయపాలెం), రాష్ట్ర స్థాయి యూనివర్సిటీ అంతర్ కళా శాల క్రాస్ కంట్రీ రన్ పోటీలలో ద్వితీయ స్థానంలో నిలిచాడు. సోమవారం గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో జరిగిన ఈ పోటీలలో మహేష్ ద్వితీయ స్థానంలో నిలిచి ఈ నెల 17, 18, 19 తారీకులలో బెంగుళూరులోని మంగుళూరు యూనివర్సిటీలో జరిగే సౌత్ జోన్ నేషనల్ ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొనేందుకు అర్హత సాధించాడు. ఈ సందర్భంగా మహేష్‌నీ శిక్షణ ఇచ్చిన ఫిజికల్ డైరెక్టర్ శ్రీ యేసు రెడ్డిని కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపల్ ,అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు అభినందించారు.

## శివనామ స్మరణాలతో మార్మోగిన శైవ క్షేత్రాలు



చీరాల, మేజర్‌న్యూస్: కార్తీక సోమవారం సందర్భంగా బాపట్ల జిల్లా చీరాల నియోజకవర్గం వ్యాప్తంగా శైవ క్షేత్రాలన్నీ భక్తుల శివనామ స్మరణలతో మారుమ్రోగా యి. ఈసందర్భంగా ఆలయ పూజారి మాట్లాడుతూ... తెల్లవారుజాము నుండి భక్తులు క్యూలైన్ లో నిలబడి స్వామిని దర్శించుకున్నారన్నారు.చీరాల జాండ్రపేట, ఆమోదగిరి పట్నం ప్రాంతాల్లోని శివాలయాల్లో సోమవారం పంచామృతాలతో అభిషేకాలు మరియు ప్రత్యేక పూజలు నిర్వహించారన్నారు.అతి పురాతన ఆలయమైన జాండ్రపేటలోని శ్రీ గంగా భ్రమరాంబ సహిత నాగలింగేశ్వర స్వామి ఆలయంలో ఉదయానే ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు. పెద్ద ఎత్తున బారులు తీరి స్వామిని భక్తులు దర్శించుకున్నారు.విద్యుత్ కాంతుల వెలుగులతో ఆలయాలు శోభయామానంగా మారాయన్నారు.ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## హాకీ పోటీలకు హైవెండ్ విద్యార్థులు




కర్లపాలెం, మేజర్‌న్యూస్: సత్తెనపల్లి లో జరిగిన జిల్లా స్థాయి హాకీ పోటీలలో పాల్గొన్న హైవేండ్ హైస్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల చైర్మన్ ఉదయచంద్ర రావు తెలియజేశారు. హాకీ లోనే కాకుండా ఇతర క్రీడలలో కూడా తమ విద్యార్థులు జిల్లా,రాష్ట్రస్థాయిలో ప్రతిభకనబరచడం అభినందనీయమని, ఈ ఫలితాలు హైవెండ్ స్కూల్ స్పోర్ట్స్ ప్రోగ్రాం వలన సాధ్యమయ్యాయని ఎండీ సాయి మహేంద్ర బాబు ,డైరెక్టర్ చాందిని, ఆంజనేయ ప్రసాద్ తెలిపారు. విద్యార్థులను , పిఈ టీ గోపీ పంచకర్ల, ఉపాధ్యాయులు లక్ష్మి ప్రసన్న, షర్మిల, రఫీ, రామలక్ష్మి, హిమబిందు తదితరులు అభినందించారు.

# ఫ్యాక్టరీల అనుమతులను రద్దు చేయాలి



రేపల్లే, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా రేపల్లె నియోజకవర్గం నిజాంపట్నం మండలం గోకర్ణమఠం గ్రామంలోని రాయల్ మెరైన్ కంపెనీలో శనివారం గ్యాస్ లీకు అయి వందలాది కార్మికులు అస్వస్థతకు గురియైనటువంటి ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపించి కంపెనీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో బాపట్ల జిల్లా కలెక్టర్ కు జైభీమ్ రావ్ భారత్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రేపల్లె అసెంబ్లీ ఇన్చార్జి దోవా రమేష్ రాంజీ పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు పర్రె కోటయ్య లు విజ్ఞప్తి చేశారు.నూతనంగా ఏర్పడినటువంటి బాపట్ల జిల్లాలో కొనసాగుతున్నటువంటి పరిశ్రమలు ఎమ్ఎస్ఎంఈ 1989 చట్టం ప్రకారం నియమ నిబంధనలు స్టాండర్డ్ ఆపరేషన్ ప్రోటోకాల్ అనుసరించకుండా కార్మికుల సంక్షేమంను రక్షణను విస్మరిస్తూ కనీసం సేఫ్టీ నిబంధనలను పాటించడం లేదని అటువంటి కంపెనీలపై విచారణకు ఆదేశించి చర్యలు తీసుకోవాలని కోరారు. రాయల్ మెరైన్ కంపెనీ వద్ద కనీసం కంపెనీ బోర్డును కూడా నేటి వరకు ఏర్పాటు చేయకపోవడం శోచనీయమన్నారు. బాపట్ల జిల్లాలో పరిశ్రమలను పర్యవేక్షణ చేయడానికి ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ అధికారిని వెంటనే నియమించేలా సంబంధిత శాఖ ఉన్నతాధికారులకు సిఫార్సు చేయాలని కలెక్టర్ ను కోరారు.జిల్లాలో అనధికారికంగా చట్టాలకు వ్యతిరేకంగా కొనసాగుతున్నటువంటి పరిశ్రమలపై జై భీమ్ రావ్ భారత్ పార్టీ నిరంతర పోరాటం సాగిస్తుందని నిబంధనలు పాటించకుండా కార్మికుల సంక్షేమం రక్షణను విస్మరిస్తున్నటువంటి పరిశ్రమల అనుమతులను రద్దు చేయాలని పార్టీ అధినేత మాజీ న్యాయమూర్తి జడ శ్రావణ్ కుమార్ ద్వారా హైకోర్టులో న్యాయపోరాటం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ రావ్ భారత్ పార్టీ అద్దంకి నియోజకవర్గ ఇన్చార్జి పులిపాటి హేబేలు జిల్లా కమిటీ సభ్యులు పోతార్లంక శివ వెంకటేశ్వరరావు భీమ్‌ఆర్మీ బాపట్ల జిల్లా అధ్యక్షులు కొచ్చర్ల వినయ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరు డివిజన్ ధర్నాను జయప్రదం చేయాలి




కనిగిరి, మేజర్‌న్యూస్: ఈనెల 11వ తేదీన నెల్లూరు డివిజన్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఎల్ఐసి ఏజెంట్లు యూనియన్ అఖిలభారత కౌన్సిల్ సభ్యులు మరియు నెల్లూరు డివిజన్ అధ్యక్షులు బెజవాడ శివయ్య అన్నారు .సోమవారం కనిగిరి శాటిలైట్ కార్యాలయం వద్ద ఎల్ఐసి ఏజెంట్ల యూనియన్ ఏఓఐ (సిఐటి యు) ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.నెల్లూరు డివిజన్ కమిటీ నాయ కులు పశ్యావుల వెంకటనారాయణ అధ్యక్షతన జరిగిన ఏజెంట్ల సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అక్టోబర్ ఒకటో తేదీ నుంచి ఎల్ఐసి పాలసీలలో నూతనంగా తీసుకొచ్చిన విధానాలకు వ్యతిరేకంగా ఏఓఐ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టాలని అఖిలభారత కమిటీ పిలుపు నిచ్చారు .పిలుపు మేరకు ఈనెల 11ననెల్లూరు డివిజన్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ,ఎక్కువ సంఖ్యలో హాజరుకావాలని అన్నారు. కేంద్ర ప్రభు త్వం ఐ.ఆర్.డి అని అడ్డుపెట్టుకొని ఎల్ఐసి లో నూతనంగా తీసుకొచ్చిన విధానాల వలన ఏజెంట్లకి ఇబ్బందికరంగా ఉందన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా ఏజెంట్లకు కమీషన్ పెంచాలని,జిఎస్టి పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇన్సూరెన్స్ సంఘంలో ఎఫ్ డి ఐ పరిమిత పెంచాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీమా సుగం, భీమా విస్తర్, బీమా వాహక్ ప్రతిపాదన రద్దు చేయాలని డిమాండ్ చేశారు .ఏజెంట్లకు ఈపీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమానికి కందుకూరు బ్రాంచ్ నాయకులు మార్తాల మల్లికార్జునరెడ్డి ,భాస్కర్ ,కనిగిరి శాటిలైట్ కార్యాలయం ఏజెంట్లు వై బ్రహ్మయ్య, మీనిగ,మధు ,డి చంద్రహాస్ రెడ్డి, రాయళ్ళ సుబ్బరాయుడు, మడక వెంకటరమణ ,కైపు వెంకటేశ్వర్ రెడ్డి, ఏవి రాజశేఖర్ రెడ్డి,వికె రావు, అనూక్, తదితరులు పాల్గొన్నారు.

## పారిశ్రామిక ప్రగతికి పాటుపడుతున్న యువనేత లోకేష్: షాలెం రాజు



అమృతలూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతికియువనేత రాష్ట్ర ఐటీ శాఖ మాత్యులు నారా లోకేష్ ఎంతగానో కృషి చేస్తున్నారని టిడిపి నేత గ్రేస్ ఫౌండేషన్ అధినేత ఖైతేపల్లి షాలెం రాజు పేర్కొన్నారు.సోమవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత వారం రోజులుగా ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ విస్తృతంగా పర్యటించి పారిశ్రామిక దిగ్గజాలను కలిసి హాలో ఆంధ్రప్రదేశ్లో పెట్టుబడులు పెట్టాలని కోరడం జరిగిం దన్నారు.పరిశ్రమల ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ స్వర్గధామంగా ఉందని, పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం తోడ్పాటుని స్తుం దని పారిశ్రామికవేత్తలు సమ్మెట్లో వివరించినట్టు గుర్తు చేశారు.గత ప్రభుత్వ విధ్వంసక విధానాల కారణంగా దారి తప్పిన పారిశ్రామిక విధానాన్ని తిరిగి గాడిలో పెట్టేందు కు, పారిశ్రామికవేత్తలను ఆకర్షించేందుకు మంత్రి లోకేష్ ప్రత్యేక శ్రద్ధ కనబరిచారని వివరించారు.పరిశ్రమ దారుల్లో నెలకొన్నటువంటి అభద్రతా భావాన్ని తొలగించి వారికి భరోసా ఇస్తూ తిరిగి రాష్ట్రానికి రప్పిం చే విధంగా మంత్రి లోకేష్ గురుతర బాధ్యత తీసుకుని పారిశ్రామికవేత్తల ను ఆహ్వానించడం జరుగుతుంద న్నారు.రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటు ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయన్న ఆలోచనతో మంత్రి లోకేష్ బాబు ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారని షాలెం రాజు తెలియ జేశారు.ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి అదేవిధంగా ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ముఖ్యంగాయువనేత లోకేష్ బాబు యువత భవిష్యత్తు కోసం, భావితరాల భవిష్యత్తు కోసం రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు మెండుగా ఉండాలన్న ఆలోచనతో ప్రత్యేక శ్రద్ధ కనపరుస్తూ చర్యలు తీసుకుంటున్నారని తెలియజేశారు.

## కార్తీక సోమవారం వేళ.. భక్తులతో కిటకిటలాడుతున్న శివాలయాలు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పెద్ద దోర్నాలలో కార్తీక మాసం పురస్కరించుకొని వేలాదిమంది భక్తులు ఆలయాలను సందర్శించారు. కార్తీకమాసం తొలి సోమవారం కావడంతో వేకువజాముననే ప్రధాన ఆలయాల్లోని కోనేర్లల్లో భక్తులు పుణ్య స్నానాలు ఆచరించారు. క్యూలో నిల్చొని ప్రధాన ఆలయాల్లో స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆలయాలకు భక్తులు అధిక సంఖ్యలో తరలి రావడంతో ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి. నవంబరు 2 నుంచి డిసెం బరు ఒకటో తేదీ వరకు కార్తీక మాసోత్సవాలు ఘనంగా జరగనున్నాయి. శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయం. శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం లలో భక్తులు పోటెత్తారు. భక్తుల ప్రధాన ఆలయాల్లో తెల్లవారుజామున 5గంటల నుంచి రాత్రి 9గంటల వరకు నిరంతర దర్శనం కల్పించ డానికి ఆలయ కమిటీ వారు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈసం దర్భంగా ప్రధాన ఆలయాలను భక్తులు దర్శించుకుని భక్తి శ్రద్ధలతో మొక్కులు సమర్పించుకుంటున్నారు. మహిళ భక్తులు ఆలయ పరిసరాల్లో కార్తీక దీపాలను వెలిగించారు. ఆలయ పరిసరాలు భక్తుల శివనామస్మరణతో మార్మోగిపోయాయి.

**శ్రీశైలంలో పెరిగిన భక్తుల రద్దీ..**

శ్రీశైలం ఆలయానికి భక్తుల రద్దీ పెరిగింది. కార్తీకమాసం మొదటి సోమవారం కావడంతో శ్రీశైలం ఆలయ క్యూలైన్లు భక్తులతో కిక్కిరిశాయి. పాతాళగంగలో పుణ్య స్నానాలు ఆచరించి గంగమ్మ వడిలో కార్తీక దీపాలను వెలిగించి భక్తులు మొక్కులు తీర్చుకుంటున్నారు. భక్తుల రద్దీ కారణంగా స్వామివారి గర్భాలయ అభిషేకాలు, స్వామివారి గర్భాలయ స్పర్శ దర్శనాలు తాత్కాలికంగా రద్దు చేశారు. స్వామివారి అలంకార దర్శనానికి మాత్రమే అనుమతిస్తున్నారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన కృష్ణ కిషోర్



కంభం,మేజర్‌న్యూస్: కంభం మం డలం, చిన్న కంభం గ్రామంలో టీడీపీ యువ నాయకులు జలపాటి వెంకట లోకేష్ ఆధ్వర్యంలో నంద్యాల శాంతి రామ్ హాస్పిటల్స్ వారు ఏర్పాటు చేయబడిన ఉచిత వైద్య శిబిరాన్ని గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభి ంచారు. ఈ శిబిరంలో గ్రామంలోని వృద్ధులకు ఉచితంగా కంటి పరీక్షలు, షుగర్ పరీక్షలు నిర్వహించారు. వృద్ధులకు కళ్ళ జోడులను ఉచితంగా అందచేశారు. కంటిలో శుక్లాలు, పొరలు ఉన్న వారికీ నంద్యాల శాంతిరామ్ వైద్యాశాలలో ఉచితంగానే శాస్త్ర చికిత్య చేయబడునని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయటం చాలా అభినంద నీయమన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తోట వెంకట శ్రీనివాసరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు అలవాల ప్రసాద్, మరియు మండల నాయకులు స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## 20 రోజుల కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన ఖాదర్ వలీ



మార్టూరు, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ మార్టూరు వారి సహకారంతో స్థానిక అమ్మ ఆశ్రమంలో స్కూల్ యూని ఫారంలపై మహిళలకు 20 రోజుల కుట్టు శిక్షణ కేంద్రాన్ని మార్టూరు మండల టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పఠాన్ ఖాదరవలి ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ టైలరింగ్ చేసే పురుషులు తగ్గుతున్నారని ఈ సమయంలో మహిళలు ఈ శిక్షణ పొందడం వల్ల గవర్నమెంట్ స్కూల్ ప్రైవేట్ కాన్వెంట్ యూనిఫారం లు కుట్టడం ద్వారా మీ ఆదాయ పరిస్థితులు మెరుగుపరుచుకోవచ్చని స్కూల్ యాజమాన్యంతో మాట్లాడి యూనిఫారంలో మీకు ఇచ్చేటట్లుగా నా వంతు సహాయం చేస్తానని మీరు బాగా శిక్షణ పొంది అభివృద్ధి పదంలో పయనించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి సహాయం అం దిస్తున్న రోటరీ క్లబ్ వారికి ఆశ్రమ అధ్యక్షులు గుంటుపల్లి చందు ధన్యవా దాలు తెలియజేశారు ఈ శిక్షణ కార్యక్ర మానికి 20 మంది మహిళలు హాజర య్యారు.

## పిచ్చి మొక్కల తొలగింపు

యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని నర్సాయపాలెం గ్రామంలో సోమవారం సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామంలో రోడ్డుకు ఇరువైపులా ఉన్నటువంటి చిల్ల కంప మొక్కలను తొలగించడం జరిగింది రోడ్డులలో ఏర్పడినటువంటి పెద్ద పెద్ద గుంతలలో జెసిబి తో మట్టిని తోలి చదును చేయడం జరిగింది గ్రామ సర్పంచి మరియు పార్టీ అధ్యక్షులు నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సాయం వెంటనే అందించాలి



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: ఎన్నికల సందర్భంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతి రైతుకు రూ.20 వేలు పెట్టుబడిసాయం అందిస్తామని చెప్పారు. ఆ హామీని వెంటనే అమలు పరచి రైతులను ఆదుకోవాలని మండల సిపిఐ కార్యదర్శి జీవి గురునాథం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల తాసిల్దార్ మహమ్మద్ నయు మ్ వారికీ వినతిపత్రం అందజేస్తూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ విధానాలవల్ల మన రాష్ట్రంలో ప్రతి రైతుకుటుంబంపై సుమారు 2 లక్షల 45 వేల రూపాయల రుణం ఉన్నది. ప్రస్తుత మండలం లో మరియు ఇతర జిల్లా ల్లో ఖరీఫ్ సీజన్లో రాయలసీమ జిల్లాల్లో కరువు పరిస్థితి మరో ప్రక్క కోస్తా తీర ప్రాంత జిల్లాల్లో భారీ వర్షాలు, వరదలు ముంచెత్తాయన్నారు. రైతులు తీవ్రంగా నష్టపోయారు.ప్రస్తుత రబీ సీజన్ లో రైతాంగం సాగు చేస్తున్న వంటలన్నింటికి రాష్ట్ర ప్రభుత్వం పంటల భీమా సొమ్ము ప్రభుత్వమే భరించి రైతాంగాన్ని తక్షణమే ఆదుకోవాలని కోరారు. రాష్ట్రంలోని పెండింగ్ ప్రాజెక్టుల పూర్తికి అవసరమైన నిధులు రాబోయే బడ్జెట్లో కేటాయించి సాగునీటి అభివృద్ధికి పాటుపడాలన్నారు ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉన్న సమయంలో పరిశ్రమలు రైతుల నుండి సేకరించిన భూములు వినియోగించనందున ఆ భూములు తిరిగి రైతాంగానికి అప్పగించాలని 32 మంది విద్యార్థుల ప్రాణ త్యాగాలు ప్రజాప్రతినిధులు రాజీనామాలతో సాధించుకున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటు రంగం కాకుండా నిలువరించేందుకు కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావాలని కోరారు.కార్యక్రమంలో రైతు నాయకులు రైతు నాయకులు కొర్లకుంట జానకి కోట్ల రమణారెడ్డి సిపిఐ మండల మండల కార్యదర్శి గుంటూరు శ్రీనివాసచారి గంగవరం పుల్లలచెరువు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు బండారు రామారావు 47వ వర్ధంతి

అద్దంకి మేజర్‌న్యూస్: ప్రముఖ రంగస్థల నటుడు, సత్యహరిశ్చంద్ర పాత్రధారి కి.శే. బండారు రామారావు 47వ వర్ధంతి అద్దంకిలో నంబూరివారి పాలెంలో ఒంగోలు లోని ఆయన విగ్రహం వద్ద వర్ధంతి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బండారు ఆనందరావు తెలిపారు. నటనకే ప్రాధాన్యత ఇచ్చి, సత్య హరిచంద్ర పాత్రకు ప్రాణం పోసి ఎంతో మంది కళాకారులకు ఆదర్శమయి, టీచరు వృత్తినే వదులుకొని, ప్రజలచేత జేజేలు పలికించుకొని, కవుల చేత శభాష్ అనిపించుకొన్న ఏకైకనటుడు బండారు రామారావు అని అన్నారు. వాస్తవంగా వీరు 'పేరు మీద''అద్దంకి ఆణిముత్యాలు బండారు బ్రదర్స్'' అనే పుస్తకావిష్కరణ జరగవలసి ఉన్నదని, అనివార్య కారణాల వలన, బండారు రామారావు కుమార్తె పద్మావతి చనిపోవడంతో పుస్తక ఆవష్కరణ కార్యక్రమం ఆగిపోయిందన్నారు. త్వరలోనే ఈ పుస్తక అవిష్కరణ జరుగుతోందని, బండారు రామారావు ఆత్మ శాంతించాలని పలువురు ప్రముఖులు, కుటుంబ సభ్యులు కళాకారులు, కళాభిమానులు కోరుకుంటున్నట్లు తెలిపారు.

## సకల మాలాధారణ స్వాములకు రెండవ రాజు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు

పొదిలి,మేజర్‌న్యూస్: పొదిలి అయ్యప్ప స్వామి దేవస్థాన ఆధ్వర్యంలో సకల మాల ధారణ స్వాములకు 50 రోజులు జరిగే అన్నదాన కార్యక్రమంలో రెండవ రోజు అన్నదాన కార్యక్రమానికి సోమవారం ఉభయదాతగా దోర్నాల నర్సారెడ్డి ధర్మపత్ని ఆదిలక్ష్మి కుమార్తె కీర్తిరెడ్డిలు వ్యవహరించారు. స్వాములకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సకల మాల ధారణ స్వాములకు అన్నదానం ఏర్పాటుచేసిన దోర్నాల నర్సారెడ్డి కుటుంబ సభ్యులను అర్చకులు నారాయణం మురళీకృష్ణమాచార్యులు ఆశీర్వదించి, ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గురుస్వాములు పాల్గొన్నారు.

## ఎస్ ఎల్ ఎస్ ఎంటర్ప్రైజెస్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే ఇంటూరి

కందుకూరు మేజర్ న్యూస్ : కందుకూరు పట్టణంలోని కనిగిరి రోడ్ లో ని ఎస్ఎల్ఎస్ ఎంటర్ప్రైజెస్‌ను ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు ప్రారంభించారు. ఈ మేరకు నిర్వాహకులు బి.గోవిందు ఎమ్మెల్యేను ఘన స్వాగతం పలికారు. కార్యదీక్షతో వ్యాపార అభివృద్ధి కోసం పట్టుదలతో పని చేయాలని నిర్వాహకులకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు.



## తేలప్రోలు సుబ్బారావు సహకారంతో శబరిమలకు పాదయాత్ర

సంతమాగులూరు మేజర్‌న్యూస్: మండలంలోని కుందుర్రు గ్రామానికి చెందిన టిడిపి నాయకులు బాపట్ల పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధి తేలప్రోలు రమేష్ బాబు సోదరులు ఎన్ఆర్ఐ తేలప్రోలు సుబ్బారావు సుధారాణి దంపతుల సహకారంతో కుందురు గ్రామము నుండి సుమారు 23 మంది అయ్యప్ప స్వాములు శబరిమల అయ్యప్ప సన్నిధానానికి పాదయాత్ర చేపట్టారు. ముందుగా స్థానిక శివాలయంలో అర్చక స్వామి రావిపాటి శేషు ఆధ్వర్యంలో నరసరావుపేట అయ్యప్ప స్వామి దేవాలయ అర్చకులు హరి గురుస్వామిల ఆధ్వర్యంలో ముందుగా లక్ష్మీ గణపతి హెూమం రుద్ర హెూమం వాస్తు హెూమాలు నిర్వహించి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు అనంతరం అర్చక స్వామి శేషు గురు భవాని హరి గురుస్వామి అయ్యప్ప స్వాములకు ఇరుముడి కార్యక్రమాన్ని నిర్వహించారు. తేలప్రోలు శ్రీనివాసరావు గురు స్వామి గ్రామంలో అయ్యప్ప స్వామి పాదయాత్రను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కుక్కపల్లి సారధి బాపట్ల పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధి తేలప్రోలు రమేష్ బాబు మండల టిడిపి సీనియర్ నాయకులు చేవూరి వాసు రెడ్డి మోటుపల్లి వాసు తదితరులు పాల్గొన్నారు. ఈ పాదయాత్రకు ఆర్థిక సహకారాన్ని ఎన్నారై తేలప్రోలు సుబ్బారావు సుధారాణి దంపతులు ప్రధాన భూమిక పోషించగా మరి కొంతమంది గ్రామస్తులు సహకరించినట్లు గురుస్వామి తేలప్రోలు శ్రీను తెలిపారు. అనంతరం సుమారు 3000 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్లాది వాసు గురు స్వామి జయరాం స్వామి నాగరాజు స్వామి మోటుపల్లి బ్రహ్మయ్య స్వాములు పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిట దాడిన శైవాలయాలు



సంతమాగులూరు మేజర్‌న్యూస్: కార్తీక మాసం మొదటి సోమవారం కావడంతో మండలంలోని దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి మండలంలోని సంత మాగులూరు కొప్పరం వెల్లలచెరువు ఏల్చూరు కొమ్మాలపాడు గ్రామాలలోని శివాలయాలలో భక్తులు దీపారాధనలు చేసి పరవశించారు కుందుర్రు గ్రామంలోని శివాలయంలో కార్తీక మాసం సందర్భంగా దేవాలయాన్ని సుందరంగా తీర్చిదిద్దారు కార్తీక మాసంలో ప్రతిరోజు శివునికి ముఖ్యమైనది అని కార్తీక పౌర్ణమి రోజు దీపారాధన చేస్తే సర్వ పాపాలు తొలగిపోతాయని కుందుర్రు శివాలయ అర్చక స్వామి రావిపాటి శేషగిరి శర్మ తెలిపారు.

## విద్యార్థులకు "మానవులందరికీ భగవద్గీత" పుస్తకాలు అందజేత



అద్దంకి మేజర్‌న్యూస్: పట్టణంలో గల యన్.టి.ఆర్ డిగ్రీ కాలేజీ, ఆర్కిడ్స్ హైస్కూలు లో చదువుచున్న విద్యార్థులకు తిరుమల తిరుపతి దేవస్థానం వారి "మానవులందరికీ భగవద్గీత" పుస్తకాలను సోమవారం ఉచితంగా పంపిణీ చేశారు. టిటిడి కోఆర్డినేటర్ చెన్నుపల్లి నాగేశ్వరరావు ఆద్వర్యంలో చెరువుకొమ్ముపాలెం గ్రామానికి చెందిన టీటీడీ భజన మండలి నిర్వాహకులు కూకట్ల రమేష్ ఈ పుస్తకాలను అందించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ పుస్తకం ప్రతి విద్యార్థికి, ప్రతి వ్యక్తికి అమృతభాండాగారంలా ఉంటుందనీ, ఈనాటి సమాజంలో ఏవిధంగా మెలగాలి, మంచి చెడులు గురించి తెలుసుకునే విధంగా అందరికీ ఉపయోగంగా ఉంటుంది అని తెలిపారు, ఈ కార్యక్రమానికి యన్.టి.ఆర్ డిగ్రీ కాలేజిలో జరిగిన కార్యక్రమములో కరస్పాండెంట్ మలాది అంజి రత్తయ్య, మలాది వెంకట రత్తయ్య, ఆర్కిడ్స్ హైస్కూలులో కరస్పాండెంట్ పొనకా కిరణ్ కుమార్ విద్యార్థులకు పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమములో కాలేజి,హైస్కూలు అధ్యాపకులు అలాగే రామిసెట్టి రవి, టీటీడీ బజన మండలి సభ్యులు చెన్నుపల్లి పవన్ వెంకట సాయి కిరణ్, గొల్లపూడి గోపీచంద్ తదితరులు పాల్గొన్నారు.

## మూడు ఇసుక టిప్పర్లు సీజ్



ఉలవపాడు మేజర్‌న్యూస్: ఉలవపాడు పంచాయతీకె రాజుపాలెం జంక్షన్ వద్ద ఇసుక అక్రమ రవాణా చేస్తున్న మూడు టిప్పర్లను సోమవారం సీజ్ చేసినట్లు ఎస్ఐ అంకమ్మ తెలిపారు. ఎటువంటి అనుమతులు లేకుండా నెల్లూరు నుండి ఒంగోలు వైపు ఇసుకను అక్రమంగా తరలిస్తున్న మూడు టిప్పర్లను గుర్తించి అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు. తదుపరి చర్యల నిమిత్తం ఒంగోలు మైన్స్ ఏడికి తెలియజేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## ప్రభుత్వ సాయం అందని కుటుంబాల వివరాలు నమోదు చేయాలి: ఎంపీడీవో



అద్దంకి, మేజర్‌న్యూస్: ప్రభుత్వ సాయం అందని కుటుంబాల వివరాలు సేకరించాలని సచివాలయ సిబ్బందితో ఎంపీడీవో అన్నారు. సోమవారం ఉదయం వర్చువల్గా మండలంలోని అన్ని గ్రామపంచాయతీ సచివాలయ సిబ్బందితో మాట్లాడారు. నేటికీ ఎలాంటి ప్రభుత్వ పథకాలు పొందని వారి వివరాలు సేరించాలన్నారు. వారి ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతాల వివరాలతో అనుసంధానం వంటి వివరాలు పరిశీలించాలన్నారు. గ్రామాల్లో ఇలాంటి కార్యక్రమాలు జరిపే సమయంలో స్థానిక ప్రజాప్రతినిదుల్ని సంప్రదించిన తరువాతనే క్షేత్రస్థాయికి వెళ్లాలన్నారు.

**వెనుకబడిన తరగతుల కుటుంబాలపై సర్వే...**

పూర్తిగా వెనుకబడిన తరగతులకు చెందిన 32 కులాలపై సర్వే నిర్వహించాలని ఎంపీడీవో సింగయ్య సచివాలయ సిబ్బందికి సూచించారు. 32 కులాలకు గాను అద్దంకి మండలం లో రెండు కులాల వారు మాత్రమే ఉన్నారని, వారి వివరాలు సేకరించాలని సూచించారు. బొమ్మనంపాడులో ఒకటి, ధేనువకొండలో మూడు, మైలవరంలో నాలుగు, శింగరకొండ పాలెంలో ఆరు, తిమ్మాయపాలెంలో ఒకటి. ఉప్పలపాడులో 90 కుటుంబాల చొప్పున మొత్తం 105 ఉన్నట్లు ఎంపీడీవో చెప్పారు. వారి వివరాలు సేకరించి అందించాలని సూచించారు.

## సుందరయ్య నగర్ సమస్యలు పరిష్కరించాలి



కందుకూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని సుందరయ్య నగర్ నందు ఉన్న సమస్యలు పరిష్కరించాలని కందుకూరు సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు. సిపిఎం పట్టణ కార్యదర్శి ఎస్ఏ గౌస్ మాట్లాడుతూ కందుకూరు పట్టణానికి సమ్మర్ స్టోరేజ్ ఏర్పాటు చేయడం కోసం అక్కడ నివాసం ఉంటున్న పేదల ఇల్లు తొలగించి పక్కనే ఇళ్ల స్థలాలు ఇవ్వటం జరిగింది రామతీర్థం నుండి కందుకూరు పట్టణానికి పరిసర ప్రాంతాలకు పైప్లైన్ ద్వారా మంచినీటి వసతి కల్పించారు సమ్మర్ స్టోరేజీ ఆనుకొని పక్కనే ఉన్న సుందరయ్య నగర్వ, లంబిని నగర్ కు మంచినీళ్ల పైప్ లైన్ గాని కొళాయి కనెక్షన్ గాని కల్పించలేదు అన్నారు. ఆ ప్రాంతంలో పారిశుద్ధ్య సమస్యలు ఉన్నాయని ఈ సమస్యల్ని తక్షణమే పరిష్కరించాలని కోరారు.కమిషనర్ మాట్లాడుతూ తక్షణమే మంచినీటి పైప్ లైన్ నిర్మాణం చేపడతామని తెలియజేశారు. మిగిలిన సమస్యలు కూడా పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు.

## రెవిన్యూ గ్రామ సభకు రైతుల నుండి 45 అర్జీలు



సంతనూతలపాడు, మేజర్ న్యూస్: మండలంలోని రుద్రవరం, లక్ష్మీపురం గ్రామాల్లో సోమవారం జరిగిన రీ సర్వే రెవెన్యూ గ్రామ సభలకు రైతుల నుండి 45అర్జీలు దాఖలు అయ్యాయి. జాయింట్ ఎల్పిఎంకు సంబంధించి అధికంగా రైతుల నుండి దరఖాస్తులు వచ్చాయి. 45 రోజుల్లో రైతులకు సంబంధించిన అర్జీలను పరిష్కరించనున్నట్లు సంతనూతలపాడు తహసీల్దార్ వేమూరి. ఆదిలక్ష్మి పేర్కొన్నారు. రుద్రవరం గ్రామంలో జరిగిన గ్రామ సభను గ్రామాభివృద్ధి నాయకులు కూకుట్ల శరత్ బాబు పర్యవేక్షించారు. రుద్రవరం, లక్ష్మీపురం గ్రామాల్లో జరిగిన గ్రామ సభల్లో డిప్యూటీ తహసిల్దార్ ఎన్. మాబు సుభాని, ఆర్. ఐ పి. రామ్ తేజ, వీఆర్వో ఎం.శ్రీనివాసులు, గ్రామ సర్వేయర్ మాధవరావు, లక్ష్మీపురం సర్పంచ్ ఎం.రామానాయుడు, గ్రామాల నాయకులు మన్నం. సుబ్బారావు, ఎస్. హరినాథ్, జి ఆదిశేషు, వి వెంకటేశ్వర్లు,. టి.శేషారావు,కే.శేషయ్య, జి వెంకట్రావు పలువురు రైతులు పాల్గొన్నారు. సోమవారం నాటితో రీ సర్వే రెవిన్యూ గ్రామసభలు సంతనూతలపాడు మండలంలో ముగిసాయి.

## వైయస్ షర్మిలకు ధన్యవాదాలు తెలిపిన గౌస్ మొహిద్దిన్



కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా మూడోసారి నియమించినందుకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వై ఎస్ షర్మిల రెడ్డి కు కందుకూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సయ్యద్ గౌస్ మొహిద్దిన్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ నియమకానికి తమ సహాయ సహకారములు అందించిన నెల్లూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ చేవూరి దేవకుమార్ రెడ్డి కు కృతజ్ఞతలు తెలిపారు.

# నీటి గల్లంతు ప్రమాదాలను నివారించండి

## ప్రజలలో చైతన్యం కలిగించండి: డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



దర్శి మేజర్‌న్యూస్: నియోజకవర్గంలో గత కొన్ని నెలలుగా కాలవల్లో, చెరువుల్లో యువకుల గల్లంతు తరుచుగా ఆవేదన కలిగిస్తుందని దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. దర్శి మండలం చింతల పాలెం చెరువులో పట్టణానికి చెందిన హరిజన వారి పాలెం యువకుడు గల్లంతవ్వడం జరిగిందన్నారు. గతంలో కూడా దర్శి పట్టణంలో కురిచేడు రోడ్‌లో ఉన్న సాగర్ కాలువలో, భీమవరంలో గణేష్ నిమజ్జనం సందర్భంగా ఈతకు వెళ్లిన యువకులు గల్లంతవడం మనకు ఎంతో బాధ కలిగించిందన్నారు ఇప్పటికైనా పోలీస్‌శాఖ అప్రమత్తమై తిరిగి ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా చర్యలు తీసుకోవాలని దర్శి నియోజక వర్గం లోని సీఐలకు, ఎస్ఐలను ఆమె విజ్ఞప్తి చేశారు. దర్శి పట్టణం, గ్రామాలలో ఉన్న కాలువలు చెరువులు, వాగులు వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి గ్రామాల్లో ఉన్న వీఆర్వో లకు, వివోలకు సచివాలయ సిబ్బంది కి ఈ మేరకు సూచనలు ఇవ్వాలని గ్రామ పోలీసుల ద్వారా ప్రమాదాలను నివారించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. అవసరమైన చోట సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేయాల్సిందిగా కోరారు అవసరమైతే స్వచ్ఛంద సేవ సంస్థల సహకారాన్ని కూడా తీసుకొని దర్శి నియోజక వర్గంలో ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా చర్యలు చేపట్టాలని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పోలీస్ శాఖకు సూచించారు.

# ఇన్‌ఛార్జ్ మంత్రి ఆనంను కలిసిన టిడిపి నాయకులు

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసరెడ్డి కార్యాలయంలో ప్రకాశం జిల్లా ఇన్చార్జ్, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని సోమవారం సంతనూతలపాడు నియోజకవర్గ టిడిపి నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. సంతనూతలపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు. మద్దినేని హరిబాబు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి అడకా స్వాములు, ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు నూకసాని బాలాజీ తదితరులు కలిసిన వారిలో ఉన్నారు.



# క్రీడా ప్రాంగణ అభివృద్ధికి భూమి పూజ



కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : కొత్తపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణం అభివృద్ధికి భూమి పూజ జరిగింది. సోమవారం మధ్యాహ్నం పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ వంశీకృష్ణ రెడ్డి అధ్యక్షతన జరిగింది. తొలుత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం. శ్రీదేవి క్రీడా ప్రాంగణం అభివృద్ధికి భూమి పూజ చేశారు. ప్రధానమంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా పథకం కింద కేంద్ర ప్రభుత్వం పాఠశాలల క్రీడా ప్రాంగణాలను అభివృద్ధి చేయడానికి నూతనంగా ఈ పథకాన్ని తీసుకొచ్చింది. కొత్తపట్నం హైస్కూల్ కు ఇప్పటికి రెండు విడతలుగా రెండు లక్షలు మంజూరు చేశారు. సంవత్సరానికి ఒక్కొక్క లక్ష చొప్పున 5లక్షల రూపాయలు ఐదు సంవత్సరాలలో ఈ పథకము ద్వారా మంజూరు అవుతాయి. ఈ భూమిపూజ కార్యక్రమంలో పాఠశాల ఫస్ట్ అసిస్టెంట్, ఫిజికల్ డైరెక్టర్ డి.సాయికిషోర్, ఫయాజ్, భాను ప్రతాప్, నాగేశ్వరరావు తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మల్లవరంలో పారిశుద్ధ్య పనులు ప్రారంభం

పొదిలి, మేజర్‌న్యూస్ : మండలంలోని మల్లవరంలో పారిశుద్ధ్య పనులను సర్పంచి రెడ్డి బోయిన వెంకటసుబ్బయ్య సోమవారం ప్రారంభించారు. మెయిన్ బజార్, ఒసి ఏరియాలో పారిశుద్ధ్య పనులను ముమ్మరం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి ఎర్రం రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, పంచాయతీ కార్యదర్శి మారెళ్ళ పద్మ, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.



# గంజాయి, చోరీ కేసుల్లో ముద్దాయిలు అరెస్ట్

**రూ 23,18,900 సొత్తు స్వాధీనం మీడియాతో జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్**





ఒంగోలు, మేజర్‌న్యూస్: గంజాయి, చోరీ కేసుల్లో ముద్దాయిలను అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ తెలియజేశారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కేసుకు సంబం ధించిన పూర్తి వివరాలను తెలియ జేశారు. మహేది హుస్సేన్ (36) నూపాడ జిల్లా, ఒడిస్సా రాష్ట్రం, షేక్ కృపారావు (36) ఒంగోలు నగరం, వేణుగోపాల్ రెడ్డి (25) తాళ్లూరు మండలం, షేక్ తరుణ్ (19) చీమకుర్తి పట్టణం, ఆవుల బ్రహ్మయ్య(27) ఎర్రగొండపాలెం మండలవాసులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి 1.350కేజీల గంజాయి, సుమారు 303 గ్రాముల బంగారం, ఒక మోటార్ సైకిల్, రూ 6700 నగదును స్వాధీనం చేసుకున్నారు. రికవరీ చేసిన చోరీ సొత్తు రూ.23,18,900 ఉంటుందని తెలిపారు. దర్శి ఎస్‌డిపివో బి. లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో పొదిలి ఎస్ఐ వెంకటేశ్వర్లుకి రాబడిన సమాచారం మేరకు పొదిలి ఎస్ఐ వారి సిబ్బంది కలిసి పొదిలి పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయం వెనుక గల ఫ్లాట్స్ వేసిన ఖాళీ స్థలం వద్దకు వెళ్ళి, అక్కడ వున్న పై ముద్దాయిలను పట్టుకొని, మధ్యవర్తుల సమక్షంలో వారిని విచారించగా వారిలో మహేది హుస్సేన్ 1.350 కేజీల గంజాయి తీసుకుని వచ్చి, దానిని పైన తెలిపిన మిగిలిన ముద్దాయిల ద్వారా అమ్మించి సొమ్ముచేసుకుందామనే ఆలోచనతో ఉండగా, సిఐ వారిని పట్టుకున్నారు. వారి వద్ద నుండి 1.350 కేజీల గంజాయి, రూ. 6700 నగదును స్వాధీన పరుచుకున్నారు. తదుపరి వారిని విచారించగా, షేక్ కృపారావు మొత్తం 8 దొంగతనం కేసుల్లో నేరం చేసినట్లు ఒప్పుకోగా అతని వద్ద నుండి సుమారు 255 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ కేసులోని ముద్దాయిలను పట్టుకోవటం, చోరీ సొత్తు స్వాధీనం చేసుకోవటంలో ప్రతిభ కనపరిచిన దర్శి డిఎస్పీ బి.లక్ష్మి నారాయణ, పొదిలి సీఐ టి.వెంకటేశ్వర్లు, పొదిలి ఎస్సై వి.వేమన, పొదిలి హెడ్ కానిస్టేబుల్ లు కె. పూర్ణచంద్ర రావు, ఎండి షాకీర్, యస్. శ్రీనివాస రావు, కానిస్టేబుల్‌లు గౌతమ్ కుమార్, కోటేశ్వరరావు, వీరాజు, బాల మురళిలను ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాలను అందించి,రివార్డ్‌ను ప్రకటించారు.

# ఫిర్యాదుదారులకు సత్వర న్యాయం: జిల్లా ఎస్పీ



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రజా ఫిర్యాదుల పట్ల సత్వర చర్యలతో భాదితులకు న్యాయం అందించుటయే లక్ష్యమని ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన మీకోసం కార్యక్రమానికి 74 ప్రజా ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు వారి వ్రాతపూర్వక అర్జీలను ఉన్నత పోలీస్ అధికారులు స్వయంగా స్వీకరించి వారితో ముఖాముఖిగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వాటిని క్షుణ్ణంగా పరిశీలించారు. ఆయా ఫిర్యాదులపై సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో మాట్లాడి ఆ ఫిర్యాదులపై చట్ట ప్రకారం విచారణ జరిపి త్వరితగతిన తగిన న్యాయం జరిగేలా చూడాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ఎక్కువగా ఆర్థిక లావాదేవీలు, భూవివాదాలు, జాబ్ ఫ్రాడ్స్ ఇతర విషయాలపై ఫిర్యాదులు అందాయి. ఈ ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో దిశా ఇన్స్పెక్టర్ సుధాకర్, డీటీసీ ఇన్స్పెక్టర్ సమీముల్లా, ఎస్సీ, ఎస్టీ సెల్ ఇన్స్పెక్టర్ సుబ్బారావు, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్సైలు ప్రభాకర్ రెడ్డి, రజియా సుల్తానా, సిబ్బంది పాల్గొన్నారు.

# కేజీబీవీ పాఠశాల, ప్రభుత్వ వైద్యశాలు తనిఖీ



బల్లికురవ, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని గుంటుపల్లి ప్రభుత్వ వైద్యశాల, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను ఎంపీడీవో కుసుమ కుమారి సోమవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ముందుగా వైద్యశాల తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. ముఖ్యంగా వైద్యశాల ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని సూచించారు. అనంతరం కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో నెలకొన్న సమస్యలు, భోజన వసతిపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యార్థులకు ఏర్పాటు చేస్తున్న వంటలను, కూరగాయలను పరిశీలించి, పలు రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలన్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని కుసుమ కుమారి పేర్కొన్నారు.

# శివ నామస్మరణతో మారుమ్రోగిన దేవాలయాలు



దర్శి, మేజర్‌న్యూస్: కార్తీక మాసం సందర్భంగా దేవాలయంలో శివ నామస్మరణతో మారుమోగాయి. భక్తులతో దర్శి శివాలయం కిటకిటలడింది.వివరాల్లోకి వెళ్ళితే కార్తీక మాసంసోమవారం సందర్భంగా దర్శి నగర పంచాయతీలోని శ్రీ కాశీ అన్నపూర్ణేశ్వరి దేవాలయంలో మహిళా భక్తులు అధికసంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమం నిర్వహించారు. భక్తులు తెల్లవారుజామునే శ్రీ కాశీ అన్నపూర్ణేశ్వర స్వామి దేవాలయం వద్దకు వచ్చి దీపాలు వెలిగించి దైవదర్శనం చేసుకుని, వేదా పండితులు తీర్థప్రసాదాలు స్వీకరించి తమ భక్తిని చాటుకున్నారు.

## విద్యకు విలువ నిచ్చే ఓటును పొందండి



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: ఉమ్మడి గుంటూరు-కృష్ణ జిల్లాలలో డిగ్రీ విద్య ను పూర్తి చేసిన సౌహృదయులైన సోదర, సోదరీమణు లందరూ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటర్లుగా నమోదు కావాలని వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు ఆదేశాలతో, వేమూరు నియోజకవర్గ ఎస్సీ సెల్ కార్యదర్శి పోకూరి సురేంద్ర కోరారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ డిగ్రీ విద్య పూర్తి చేసిన విద్యార్థులు,నిరుద్యోగులు, ఉద్యోగులు అందరూ కలసి ఒక ఎమ్మెల్సీని 2025 మార్చి నెలలో ఎన్నుకొనవలసి ఉన్నదన్నారు.ఈ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ కూటమి తరపున మాజీ మంత్రివర్యులు ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ పోటీ చేస్తున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చం ద్రబాబు నాయుడు ప్రకటించి ఉన్నారు . ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాలకు చెంది,డిగ్రీ విద్యను పూర్తి చేసిన విద్యార్థులు,నిరుద్యోగులు, ఉద్యోగులు అం దరూ ఈ ఎన్నికలలో ఓటు హక్కు పొందుటకు ఈనెల ఆరవ తేదీ లోపు దరఖాస్తు దాఖలు చేయాలని కోరారు. ఫారం-18 పూర్తి చేయవలసిన వారు వెంటనే డిగ్రీ సర్టిఫికె ట్,ఆధార్,ఓటర్ కార్డు జిరాక్స్ కాపీలు,ఒక ఫోటో తో దరఖాస్తు పూర్తి చేసి,అటెస్టేషన్ చేయించి, మండల రెవె న్యూ కార్యాలయం నందు గాని,మీకు దగ్గరలో ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయాలలో గాని అందించాలని సురేంద్ర కోరారు.

## చిన్నారిని ఆశీర్వదించిన తిరుపతిరెడ్డి



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: కనిగిరి నగర పంచాయతీలోని కొత్తూరు గ్రామంలోకి మానికి చెందిన భోగాల ప్రసాదరెడ్డి కుమార్తె హర్షిణీ ఓణీల ఫంక్షన్ సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హనుమంతునిపాడు మండల టీడీపీపార్టీ అధ్య క్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, గాయం రామిరెడ్డి, చీక టి వెంకటసుబ్బయ్య పాల్గొని చిన్నారి హర్షిణినీ ఆశీర్వదించారు.

## నివాళులు అర్పించిన ఎమ్మెల్యే సోదరుడు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు పట్టణంలోని 1వ వార్డులో కాపు నాయకులు దుత్తా బాల ఈశ్వరయ్య గారి సోదరి బాలమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మరణించగా, విషయం తెలుసుకున్న గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి వారి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. స్థానిక నాయకులు నివాళులు అర్పించారు.

## కులగణనతో పాటుగా బీసీ గణన కూడా చేపట్టాలి: యార్లగడ్డ గోపి



వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: రాష్ట్రంలో జనగణన తో పాటు ఓబీసీ కులాల గణన కూడా చేపట్టాలని, బీసీలకు అన్ని రంగాల్లో రావలసిన రిజర్వేషన్ తో పాటుగా, చట్టసభలలో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ కల్పించాలని బాపట్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు యార్లగడ్డ గోపి డిమాండ్ చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కూటమి ప్రభుత్వం బీసీలకు రక్షణ చట్టం అమలు చేస్తామని హామీ ఇచ్చిందని అ హామీని త్వరితగతిన అమలు చేయాలని కోరారు.అదేవిధంగా గత వైసిపి ప్రభుత్వ హయాంలో బీసీ కార్పొరేషన్ పూర్తిగా నిర్వీర్యం అయిపోయిందని,నిధులు కూడా మంజూరు చేయలేదని గుర్తు చేశారు.కావున కూటమి ప్రభుత్వం ఈ బడ్జెట్ సమావేశంలో బీసీ కార్పొరేషన్ కు తగినన్ని నిధులు కేటాయి ంచి, బీసీల అభ్యున్నతికి ఉపయోగించాలని కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా కూటమి ప్రభు త్వం ఎన్నికల్లో హామీల్లో భాగంగా 50 సంవత్సరాలకే పెన్షన్ అందిస్తామని హామీ ఇచ్చిందని ఇచ్చిన హామీ మేరకు నూతన పెన్షన్ విధానాన్ని అమలు చెయ్యాలన్నారు.

# గ్రామాలలో ఎవరైనా బెల్ట్ షాపు నిర్వహిస్తే తాటతీస్తా



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: గ్రామాలలో ఎవరైనా బెల్ట్ షాపులు నిర్వహిస్తే తాటతీస్తానంటూ సింగరాయకొండ సిఐ చావా హజరత్తయ్యా పేర్కొన్నారు. సోమవారం జరుగుమల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో పోలీస్ సిబ్బందితో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సింగరాయకొండ సిఐ హజరత్తయ్యా మాట్లాడుతూ ఈ మండలంలో కె.బిట్రగుంట చింతలపాలెం కామేపల్లి గ్రామాలలో మాత్రమే మద్యం దుకాణాలు ఉన్నాయన్నారు. ఈ దుకాణాలు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 10 గంటలకు ఈ అమ్మకాలు నిర్వహిస్తారన్నారు. ఈ మండలంలో 20 గ్రామ పంచాయతీలు 24 గ్రామాలు ఉన్నాయని ఎక్కడైనా ఎవరైనా గ్రామాలలో బెల్ట్ షాపులు నిర్వహించిన అమ్మకాలు పెట్టిన ఎంతటి వాడైనా సరే వారిపై కేసు నమోదు చేసి జైలుకు పంపించడం ఖాయం అంటూ సింగరాయకొండ సిఐ హాజరైతే వదిలే పరిస్థితి ఉండదంటూ ఆయన పోలీస్ సిబ్బందికి పలు సలహా సూచనలు ఇవ్వడం జరిగింది అన్నారు. ఈపాటికి గ్రామాలలో పోలీస్ సిబ్బందికి ఎక్కడెక్కడ బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారు వాటిపై ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని ఒకవేళ అమ్మకాలు నిర్వహించిన వారిపై కేసు నమోదు చేయాలని ఎంతటి వాడైనా సరే వదిలే పరిస్థితి ఉండదంటూ వాళ్ళపై కూడా కేసు నమోదు చేస్తామంటూ జిల్లా ఎస్పీ ఆదేశం మేరకు గ్రామాల్లో బెల్ట్ షాపులు అరికట్టేందుకే ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం అన్నారు అంతే కాక గ్రామాల్లో ఎవరైనా బెల్ట్ షాపు నిర్వహించిన వెంటనే గ్రామాల్లో ఉన్న ప్రజలు పోలీసులకు సహకరించాలని పోలీసులకు ఫోన్ ద్వారా సమాచారం అందించాలని సిఐ తెలిపారు. ప్రధానంగా ఈ మండలంలో రెస్టారెంట్లు దాబాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని అక్కడ కూడా మద్యం అమ్మకాలు చేపడితే చర్యలు కూడా కఠినంగా ఉంటాయని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

# గ్రామీణ యువతకు 5వ రోజు వృత్తి నైపుణ్య శిక్షణ



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని జరుగుమల్లిలో వ్యవసాయ కార్యలయం నందు గ్రామీణ యువత ఐదవ రోజు ఉత్తి నైపుణ్య శిక్షణ కార్యక్రమం ఆత్మ ప్రకాశం వారి ఆధ్వర్యంలో ఈ శిక్షణ కార్యక్రమం చేపట్టినట్టు మండల వ్యవసాయ శాఖ అధికారి డి.యుగంధర్ రెడ్డి తెలిపారు. అయితే ఈ శిక్షణకు కార్యక్రమానికి డిపిడి ఆత్మ ఎం.సుబ్రహ్మణ్యేశ్వర అధ్యక్షతన మొదటి నాలుగు రోజులు శిక్షణా కార్యక్రమంలో నేర్చుకున్న అంశాల గురించి రైతులతో పునర్చన చేయించారు. ప్రతి రైతు చేత ఒక్కొక్క ప్రత్యేక అంశం గురించి చార్ట్ మీద వాయించి వారితో మిగిలిన రైతులందరూ అర్థం చేసుకుని వివరించడం జరిగిందన్నారు. శిక్షకు సంబంధించి అంశాలతో పాటు జండర్ నాలెడ్జ్ అంశాలు కూడా ఈ శిక్షణలో ఇవ్వడం జరిగిందన్నారు. జిల్లా శిక్షణ కేంద్రం సమన్వయకర్త ఎం.రామ్మోహన్రావు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో ప్రతి అంశం చాలా సూక్ష్మమైనది కాబట్టి అందరూ చెడ్డగా నేర్చుకుని సందేహాలు ఏమైనా ఉంటే అడిగి తెలుసుకోవాలని పలు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. కృషి విజ్ఞాన కేంద్రం దర్శి ప్రోగ్రాం కోఆర్డినేటర్ జి.రమేష్ మాట్లాడుతూ జీవన ఎరువులు జీవసిరింద నా సినిమా వాడకం ఉపయోగాలు గురించి వివరించడం జరిగిందన్నారు. ఏదుల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ బయో కల్చల్ తయారీ విధానం గురించి ఉపయోగాలు గురించి వివరించడం జరిగిందన్నారు. టంగుటూరు వారు దశ కషాయం తయారీ ఉపయోగాల గురించి వివరించడం టి.విజయలక్ష్మి శిక్షణలో అవగాహన కల్పించినట్టు జరిగిందన్నారు. వై.వెంకట్రావు మాట్లాడుతూ మూత్ర ఇంగువ ద్రావణం పంచ పత్ర కషాయం తయారీ, ఉపయోగాలు గురించి వివరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వనల కేంద్రం వ్యవసాయ శాఖ అధికారులు శైలజ, వెంకట శేషమ్మ, వ్యవసాయ విస్తీర్ణాధికారి పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ ఆమలు చేయాలి: జెల్దీ భాగ్య శ్రీధర్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఎన్నికల్లో కూటమి నాయకులు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను వెంటనే అమలు చేసి వ్యవసాయ కార్మికులను ఆదుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం బాపట్ల జిల్లా కార్యదర్శి జెల్దీ భాగ్య శ్రీధర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సూపర్ సిక్స్ హామీలతో పాటు ఇతర హామీలను కూడా తక్షణమే అమలు చేయాలని కోరుతూ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సమితి సమావేశం నిర్వహించి ముఖ్య ఉద్దేశం తెలిపారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ తల్లికి వందనం అమలు చేయకపోవడం వల్ల వ్యవసాయ కార్మికుల పిల్లల ఫీజులు పెనుభారంగా మారి చదువులు మానేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలతో గ్రామాల్లో, పట్టణాల్లో నివసిస్తున్న పేద ప్రజానికానికి ఎంతో కొంత కుటుంబాలకు ఆర్థిక సహాయం తోడువుతుందని, సూపర్ సిక్స్ హామీలు అమలు కాకపోవడంతో పేదలు ఆర్థికంగా అనేక ఇబ్బందులు పడుతున్నారని శ్రీధర్ అన్నారు. స్కూల్ కి వెళ్లే ప్రతి విద్యార్థికి 15000 రూపాయలు అంది ంచాలని, సాంకేతిక కారణాలను పక్కన పెట్టి అర్హులందరికీ ఉచిత గ్యాస్ సిలిండర్ల ఇవ్వాలని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాలని, యువతకు 20 లక్షల ఉద్యోగాలు, నెలకు మూడు వేల రూపాయలు నిరుద్యోగ భృతి తక్షణమే చెల్లించాలని, ప్రతి రైతుకి ఏటా 20, 000 రూపాయలు ఆర్థిక సహాయం అంది ంచాలని, మహిళలకు చేయూత పథకం తక్షణమే అమలు చేయాలని, ఇంటింటికి రక్షిత త్రాగు నీరు అందించాలని, స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలను 3 లక్షల నుండి 10 లక్షల వరకు పెంచాలని, పేదలకు పశువులు కొనుగోళ్లు, దాణా, మందులు కొనుగోళ్లపై సబ్సిడీలు, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, గోకులాలు ఏర్పాటు చేసి పశువులు మేత కోసం బంజరు భూములు కేటాయించాలని, వ్యవసాయ కూలీలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి రాయితీలు, సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మామిడిబత్తుల అశోక్, కంచర్ల యేసు రత్నం, ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఎదురుదురుగా రెండుద్విచక్ర వాహనాలు ఢీ




త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండలంలోనిఅనంతపురం అమరావతి హైవే ప్రధాన రహదారి వె ల్లంపల్లి సమీపంలో వేగంగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని రెండు వాహనాలు పూర్తిగా కాలిపోయాయి ఈ సంఘటనలో ఒకరు అక్కడికక్కడే మృతిచెందగా మరో ఇద్దరు తీవ్ర గాయాలపాలై వైద్య చికిత్స నిమిత్తం వైద్యశాలకు తరలించారు. ఈ విషయం తెలిసిన వెంటనే శివ బసవరాజ్ సంఘటన స్థలానికి వెళ్లి ఢీకొని పూర్తిగా కాలిపోయిన వాహనాల ను పోలీస్ స్టేషన్కు తరలించారు వివరాల్లోకెళితే పెద్దారవీడు మండలం ప్రగల్లపాడు గ్రామానికి చెందిన చిన్న నాగయ్య 42 అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై వేగంగా వస్తుండగా ఎదురుగా మరో వాహనంపై వేగంగా వెళ్లి వెల్లంపల్లి సమీపంలో రెండు వాహనాలు ఢీకొన్నాయి ఈ ప్రమాదంలో చిన్న నాగయ్య అక్కడికక్కడే మృతిచెందగా మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన రాజు 19 అనే వ్యక్తికి ముఖంపై నుండి శరీరం వరకు పూర్తిగా కాలి పోయింది మరొకరు సునీల్ 19 తీవ్ర గాయాల పాలయ్యాడు. సమాచారం అందుకున్న వెంటనే వీరికి మెరుగైన వైద్యం అందించి కాపాడేందుకు స్థానిక ఎస్సై శివ బసవరాజ్ ప్రయత్నం చేశారు. కేసు కూడా నమోదు చేశారు ఈ విషయంలో సంఘటన జరిగిన పూర్తి వివరాలు తెలుసుకునేందుకు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివ బసవరాజ్ తెలిపారు.

## రైతు సేవా కేంద్రంలో రైతులకు పలు సూచనలు



బేస్తవారిపేట, మేజర్‌న్యూస్ బేస్తవారి పేట మండలంలోని జె బి కె పురం రైతు సేవా కేంద్రం పరిధిలో పొగాకు పంట బదులుగా ప్రత్యామ్నాయం పం టలు వేయాలని మండల వ్యవసాయ అధికారి జక్కం మెర్సీ సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ జిల్లాలో అధిక సంఖ్యలో పొగాకు సాగు చేయడం వల్ల దానికి ధర తగ్గే అవకాశం ఉంది. కావున మండలంలోని రైతులు పొగాకు బదు లు కంది మినుము ,శనగ,వంటి పంట లు వేసుకోవాలని తెలియజేశారు. కార్య క్రమంలో మండల వ్యవసాయ అధికారి జక్కం మెర్సీ గ్రామ వ్యవసాయ సహాయ కులు, షేక్ .జూబేర్ గ్రామ సర్పంచ్ కె.వెంకట లక్ష్మమ్మ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణానికి ముళ్ళ పొదలు తొలగింపు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామ పంచాయితీ 9వ వార్డులో వెల్లటూరు ఛానల్ కాలువ కట్ట పై సీసీ రోడ్డు నిర్మాణానికి పనులు ప్రారంభించినట్లు వేమూరు నియోజ కవర్గ బీసీ సెల్ అధ్యక్షులు, పంచాయితీ 9వ వార్డు మెంబర్ బట్టు మల్లికార్జున రావు తెలిపారు.సోమవారం భట్టిప్రోలు బస్టాండ్ వంతెన దగ్గర నుండినాగేంద్ర స్వామి పుట్ట వరకు జంగిల్ తొలగించె నిమిత్తం జెసిబి తో పనులు ప్రారంభించి, పనులు పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. పిచ్చి మొక్కలు ముళ్ళకంపలు,చెట్లు తొలగింపు అయిన పిమ్మట నూతన సిమెంట్ రోడ్డు కు శ్రీకారం చుట్టి రోడ్డు నిర్మాణ పనుల ను ప్రారంభిస్తారని ఆయన పేర్కొన్నారు.

## శివనామస్మరణతో మార్మోగిన శివాలయం



కురిచేడు, మేజర్‌న్యూస్: కురిచేడు గ్రామంలో వెలసిన ప్రాచీన శివాలయంలో వెలసిన శ్రీ జ్ఞాన పరశురాంభ సమేత కాళహస్తీశ్వర స్వామి దేవాలయం నందు సోమవారం భక్తులు శివనామస్మరణతో నిండిపోయారు. నవంబర్ నెల నుండి డిసెంబర్ నెల వరకు కార్తిక మాసం ఉంటుంది. శివునికి అత్యంత ప్రీతికరమైన మాసం కార్తీక మాసం కనుక ఈ మాసంలో నది స్థానాలు చేసి భక్తులు శివాలయంలో దీపాలు వెలిగించి మొక్కుబడులు తీర్చు కున్నారు. ఆలయ పూజారి సుబ్బారావు శాస్త్రి 9 గంటల వరకు స్వామివారికి అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వచ్చిన భక్తులకు అభిషేకాలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. భక్తులు తలంటు స్నానాలు చేసి శివాలయంలో దీపాలు వెలిగించి స్వామివారికిమొక్కుబడులుతీర్చుకున్నారు.

## కామాక్షి చంద్రమౌళీశ్వరస్వామి దేవస్థానంలో పూజలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: కార్తీకమాసం మొదటి సోమవారం సందర్భంగా మండలకేంద్రమైన సిఎస్ పురంలోని శ్రీకామాక్షి సమేత చంద్రమౌళీశ్వరస్వామి దేవస్థానంలో విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం అర్చకులు శ్రీకృష్ణశర్మ ఆధ్వర్యంలో ఉదయం స్వామి వారికి పంచామృత ఫల రుద్రాభిషేకం పూజలు నిర్వహి ంచి అనంతరం పట్టువస్త్రాలు పూలమాలలతో స్వామి వారిని అమ్మవారిని అలంకరించి పూజలు చేశారు. ఈ సందర్భంగా మహిళలు భక్తులు తెల్లవారుజామునే దేవస్థానంలో కార్తీకదీపాలు వెలిగించి స్వామివారిని అమ్మ వారిని దర్శించుకుని పూజలుచేసి తీర్థప్రసాదాలు స్వీకరిం చారు. అదేవిధంగా కార్తీక సోమవారం పురస్కరించుకుని పలువురు అయ్యప్పస్వామి శివస్వామి మాలధారణ చేప ట్టి దీక్షలు ప్రారంభించారు. కార్తీకమాసం మొదటి సోమ వారం కావడంతో భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజావాణిలో నలుగురు అధికారులు హాజరు - మిగిలిన అధికారులు డుమ్మా



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ప్రజల సమస్యల కోసం వాటి పరిష్కార మార్గం కోసం ప్రతి సోమవారం స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో ప్రజావాణి నిర్వహించారు. అయితే సోమవారం జరుగు మల్లి ఎమ్మార్వో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ఎమ్మార్వో, ఈఓఆర్‌డి, అంగన్వాడి సూపర్వైజర్, వెలుగు ఏపిఎం తప్ప మిగిలిన అధికారులు ప్రజావాణిలో డుమ్మా కొట్టారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను వివిధ శాఖలకు సంబంధించి ఆ అర్జీలకు ఆయా శాఖ అధికారులే డుమ్మా కొట్టారని ఎమ్మార్వో తెలిపారు. ఈ విషయంపై ఎమ్మార్వో వివరణ కోరగా ప్రజావాణికి మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా రావాల్సిందే అని అయితే అధికారులు పూర్తిస్థాయిలో ప్రజావాణికి రావడం లేదని ఎంఆర్ఓ జనార్ధన్ పేర్కొన్నారు.

## హైందవ శంఖారావం సభ పోస్టర్ ఆవిష్కరణ



బాపట్ల, మేజర్‌న్యూస్: ఆర్ ఎస్ ఎస్ రాష్ట్ర ప్రచార ప్రము ఖ శ్రీ వాసు దేవాలయాలకు స్వయం ప్రతి కలిగించే లో పు వాటి నిర్వహణలో చేయాల్సిన సంస్కరణ నిమిత్తం ప్రభుత్వం ముందు డిమాండ్లు ఉంచేందుకు హైందవ శంఖారావం సభను నిర్వహించనున్నట్లు తెలిపారు. సన్నాహక సమావేశం ఆదివారం ఆర్ఎస్ఎస్ కార్యాల యంలో నిర్వహించినట్లు తెలిపారు. 2025 జనవరి 5న విజయవాడలో నిర్వహించనున్న హైందవ శంఖారావం భారీ బహిరంగ సభ అంశాలతో కూడిన అజెండాను రూ పొందించినట్లు తెలిపారు. ఆర్ ఎస్ ఎస్ సభ్యులు రామా రావు,శివన్నారాయన, వెంకట శివ గోపి పాల్గొన్నారు.

## కార్తీక పురాణం పుస్తకాలు వితరణ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం భీమావారి పాలెం లోని మహా లక్ష్మి అమ్మవారి చెట్టు దగ్గర బండ్రెడ్డి రజని మహిళలకు కార్తీక సోమవారం సందర్భంగా కార్తీక పురాణం పుస్తకాలు అందచేశారు. తరువాత కార్తీక పురాణం కథ చదివి భక్తులకు వివరించారు.

# ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు పరచాలి



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు, రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు పరచాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవివి ప్రసాద్ డిమాండ్ చేశారు. త్రిపురా ంతకం మండలంలోని మేడపి గ్రామ సచివాలయంలో ఎన్నికల హామీకి సంబ ంధించిన వినతి పత్రం అధికారు లకు అందించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి ప్రసాద్ మాట్లాడుతూ 2024 ఎన్నికల సందర్భంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతి రైతుకు రూ.20 వేలు పెట్టుబడి సాయం అంది స్తామని హామీ ఇవ్వడం జరిగింది. గత ప్రభుత్వ విధానాల వల్ల మన రాష్ట్రంలో ప్రతి రైతు కుటుంబంపై సుమారు 2 లక్షల 45వేలు రూపాయల రుణం బారం పడింది అన్నారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో రాయలసీమ జిల్లాల్లో కరువు పరిస్థితి మరో ప్రక్క కోస్తా తీర ప్రాంత జిల్లాల్లో భారీ వర్షాలు, వరదలు ముంచేతాయని ఆయన అన్నారు. దీనితో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఖరీఫ్ సీజన్లో సుమారు 12 లక్షల ఎకరాల్లో రైతాంగం పంటలు వేయ్య లేకపోయారు అన్నారు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ ముగిసింది. రబీ సీజన్ ప్రారంభమై రైతులు పెట్టుబడి కోసం ఎదురుచూస్తున్న దశలో మీరు ప్రకటించిన రైతుకు 20 వేల రూపాయల పెట్టుబడి సాయం ఇచ్చి ఆదుకోవాలని ఆయన కోరారు. రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం గత 5 సంవత్సరాలుగా అటకెక్కింది అన్నారు. ఈ దశలో పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు మంజూరుకు ప్రభు త్వం చేస్తున్న కృషి అభినందనీయం అని ప్రసాద్ అన్నారు. అలాగే వెనకబడిన ప్రాంతాలైన ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాలతో పాటు రాష్ట్రంలోని పెండింగ్ ప్రాజెక్టుల పూర్తికి అవసరమైన నిధులు రాబోయే బడ్జెట్ కేటాయించి సాగునీటి రంగ అభివృద్ధికి తోడ్పడాలని ఆయన కోరారు. రాష్ట్రంలో సుమారు 40 వేలకు పైగా ఉన్న చెరువుల్లో ఉత్తరాంధ్ర జిల్లాల్లో అత్యధికంగా 21 వేలకు పైగా ఉన్నాయి అన్నారు. గత అనేక సంవత్సరాలుగా చెరువులు ఆక్రమణలకు గురై కనీస మరమ్మత్తులకు నోచుకోలేదు అని గుర్తు చేశారు.చెరువుల పునరుజ్జీవనానికి ప్రభుత్వం దృష్టి సారించాలని ఆయన కోరారు. ప్రస్తుత రబీ సీజన్లో రైతాంగం సాగు చేస్తున్న పంటల న్నింటికీ రాష్ట్ర ప్రభుత్వం పంటల బీమా సొమ్ము ప్రభుత్వమే భరించి రైతాంగాన్ని ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మం డల కార్యదర్శి బాణాల రామయ్య, రామయ్య, డాంగే, వెం కటేశ్వర్లు, బాల నాగయ్య, వెంకటసుబ్బయ్య, సూర్యనా రాయణ, గుర వయ్య, కోటయ్య,రామయ్య పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాములకు అన్నదాన వేడుకలు ప్రారంభం

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: స్థానిక త్రిపురాంతక స్వామి ఆలయంలో సోమవారం దాతల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములు అన్నదాన వేడుకలు ప్రారంభమైనవి. డాక్టర్ కొత్తపల్లి. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సంతనూత లపాడు గ్రామస్తులు తన్నీరు మోహనరావు, యం.రామా రావు, కే.నాగాంజనేయులు, ఉప సర్పంచ్ ఇన్నమూరి వెంక టసుబ్బయ్య తదితరులు పర్యవేక్షణలో దాతల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాముల అన్నదాన వేడుకలను ప్రారంభించారు. డాక్టర్ కొత్తపల్లి. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గత 21 సం వత్స రాల నుండి దాతలు సహకారంతో అయ్యప్ప తది తర స్వా ముల మాలలు ధరించిన భక్తులకు ప్రతి ఏటా కార్తీక మా సంలో అన్నదాన వేడుకలను నిర్వహిస్తున్నారు. 41 రోజు లు పాటు అయ్యప్ప స్వాముల అన్నదాన వేడుకలు జరు గును.



సోమవారం అయ్యప్ప, శివ, భవాని, శ్రీ వెంకటేశ్వర స్వామి, మాలలు ధరించిన సుమారు 100 మంది భక్తులు అన్నదాన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సంత నూతల పాడు జడ్పిటిసి దుంపా రమణమ్మ, వైస్ ఎంపీపీ తన్నీరు రాగమ్మ, సంతనూతలపాడు సర్పంచ్ దర్శి నాగమ ణి, రుద్ర వరం సర్పంచ్ ఓ.బలరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రెచ్చిపోతున్న బైక్ దొంగలు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని పెద్ద దోర్నాల్లో పార్కింగ్ వాహనాలు చేసే వాహనాలే టార్గెట్. ఎక్కడైనా వాహనాలు పార్కింగ్ చేసి పనులకు లోపల వెళ్ళి బయటకు వచ్చి చూసేసరికి వాహనదారులు కంగుతింటున్నారు. వారి బైక్ దొంగతనానికి గురి కావడంతో లబోదిబో మంటూ పోలీస్టేషన్ మెట్లు ఎక్కుతున్నారు. మొన్న అయ్యప్ప స్వామి ఆలయం వద్ద గాలి ప్రతాప్ రెడ్డి. అయ్యప్ప స్వామి ద్విచక్రవాహనం దొంగతనం చేశారు. సీసీ కెమెరాలు వున్నా ఏమాత్రం జంకకుండా యదేశ్చగా దొంగతనం చేసేందుకు వెనకాడటం లేదు బైక్ దొంగలు. దోర్నాలలో రోజు రోజుకు దొంగతనాలకు పాల్పడుతున్నారు సోమవారం మధ్యాహ్నం రామయ్య హోటల్ దగ్గర వాహనం భోజనానికి వెళ్లి వచ్చేటప్పటికి బైక్ మాయమైపోయింది. దుగ్గెంపూడి అల్లు రెడ్డి ద్విచక్ర వాహనం మాయమైపోయింది. ఇలాంటి ఘటనే రెండు రోజుల నుంచిచోటుచేసుకుంది. బైక్ దొంగలు రెచ్చి పోతున్నారు. రోజుకు ఎదో ఒకచోట బైకుల చోరీకి పాలు పడుతున్నారు. గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారని గమనించిన పోలీసులకు ఫిర్యాదు చేశానని, పోలీసులు చొరవ తీసుకొని తన బైక్ తనకు ఇప్పించాలని కోరారు.

# భైరవకోనలో ముత్యాల భారతినారాయణరెడ్డి పూజలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పర్యా టక శైవక్షేత్రమైన భైరవకోనలో కార్తీకసోమవారం సందర్భంగా మండలంలోని అయ్యలూరివారిపల్లె సర్పంచ్ ముత్యాల భారతినారాయణరెడ్డి, పలువురు నాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ముందుగా స్థానిక జలపాతం వీక్షించి అనంతరం శ్రీకాలభైరవేశ్వరస్వామి త్రిశ్రీ ముఖ దుర్గాంబ అమ్మవారు శ్రీనగరేశ్వరస్వామిలను దర్శిం చుకుని అభిషేకం కుంకుమార్చన పూజలు నిర్వహించి తీం ర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం దేవస్థానం నిర్వాహ కులు ముప్పాళ్ల శ్యామసుందరరాజు సూచనలతో అర్చకులు



సర్పంచ్ భారతినారాయణరెడ్డి, నాయకులను దేవస్థానం పట్టువస్త్రాలతో సత్కరించి ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ పూజా కార్యక్రమంలో సర్పంచ్ భారతి నారాయణరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

## ది గుంటూరు అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ ప్రారంభోత్సవంలో అన్నా రాంబాబు

మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని స్థానిక శ్రావణి హాస్పిటల్ ఎదురుగా చేపట్టిన ది గుంటూరు అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ -16 శాఖ కార్యాలయంలో సోమవారం ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గిద్దలూరు మాజీ శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైకాపా ఇన్చార్జ్ అన్నా రాంబాబు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం బ్యాంకు యాజమా న్యం అన్నా రాంబాబును ఘనంగా సత్కరించారు.



## ఉరి వేసుకొని యువకుడు మృతి



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండ లంలోని మారెళ్ళ గ్రామ లో ఉరి వేసు కుని ఆ గ్రామానికి చెందిన వెల పల్లి సురేష్ (25) సోమవారం మృతి చెందాడు. అతను డిగ్రీ వరకు చదివి ఇంటి వద్ద ఉద్యోగం లేక ఖాళీగా ఉంటున్నాడు. ఉద్యోగం రాలేదని, తల్లిదండ్రులకు భారంగా ఉన్నానని మనస్థాపముతో మృతి చెం దినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కుటుంబ సభ్యుల సమా చా రం మేరకు ఎస్సై వై.నాగరాజు మృతు డు సురేష్ మృత దేహాన్ని పరిశీలించి కే సు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## అక్రమ నిల్వ ఉంచిన బియ్యం సీజ్



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మం డలంలోని ఈదర పంచాయతీ పరిధి లోని కొమ్మవరం రేషన్ దుకాణంలో అక్రమంగా నిల్వ ఉంచిన 574 కేజీలు (10 బస్తాలు) సీజ్ చేసినట్లు ఎన్ఫోర్స్మె ంట్ డిటి లక్ష్మీ ప్రసన్న తెలిపారు. రేషన్ దుకాణం డీలరు మేకల సీతా రెడ్డిపై 6ఎ కేసు నమోదు చేసి, సీజ్ చేసిన బియ్యాన్ని వీఆర్వో కాపూరి దయానందా నికి అప్పగించినట్లు ఎన్ఫోర్స్మెంట్ డీటీ తెలిపారు. ఆమె వెంట రీ సర్వే డీటీ అద్ద ంకి స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## భక్తులు, పర్యాటకులు జాగ్రత్తలు పాటించాలి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోన సం దర్శించు భక్తులు, పర్యాటకులు తగు జాగ్రత్తలు పాటించాలని యస్ఐ ఆర్.సు మన్ అన్నారు. కార్తీకమాసం మొదటి సోమవారం సందర్భంగా భైరవకోనలో జలపాతం, దేవస్థానంల వద్ద ఏర్పాట్లను దేవస్థానం కార్యనిర్వాహణాధికారి డి.వం శీకృష్ణారెడ్డి, ముప్పాళ్ల శ్యామసుందరరా జుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భ ంగా జలపాతం వద్ద ఎటువంటి తొక్కిస లాటలు లేకుండా భక్తులు పర్యాట కులు జాగ్రత్తలు తీసుకుని దేవస్థానం వారికి సహకరించాలని అదేవిధంగా అమ్మవారు స్వామివార్ల దర్శనానికి భక్తు లకు ఇబ్బందులు లేకుండా క్యూలైన్లు ద్వారా దర్శనం చేయించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం దేవస్థానంలో పూజలుచేసి తీర్థప్రసాదాలు స్వీకరిం చా రు. కార్తీకసోమవారం కావడంతో భక్తుల కోలాహలంతో భైరవకోన పరిస రాలు సందడి నెలకొన్నది. ఈ కార్యక్రమంలో అర్చకులు, దేవస్థానం సిబ్బంది ఉన్నారు.